RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY

విలేకరులు కావలెను

సిటిజన్ టైమ్స్

CITIZEN TIMES TELUGU DAILY

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణ అన్ని జిల్లాలలో ఉన్న మండలాల వారీగా రిపోర్టర్‌లు, ఇంఛార్జ్‌లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9966447776, 9100468696.

VOLUME : 15 ISSUE : 305 CHIEF EDITOR : KANCHERLA SANDEEP KUMAR VISAKHAPATNAM 25-5-2025 Pages 8 Rs: 2-00

సంపుటి : 15 సంచిక : 305 చీఫ్ ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ విశాఖపట్నం 25-5-2025 పేజీలు 8 రూ. 2.00

# రాష్ట్రాభివృద్ధికి చతుర్ముఖ వ్యూహం

**2047కల్లా 2.4 లక్షల కోట్ల డాలర్ల జీఎస్‌డీపీ మా లక్ష్యం**

**నీతి ఆయోగ్ పాలకమండలి భేటీలో సీఎం చంద్రబాబు**

**ఏపీ అభివృద్ధిపై బ్లూ ప్రింట్ ప్రజంటేషన్**

**వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు 3 ఉపసంఘాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన**



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంస్కరణలు, రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. శనివారం జరిగిన పదో నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానాలు ఇతర రాష్ట్రాలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన కొనియాడారు. నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ చేపట్టిన సంస్కరణలను అన్ని రాష్ట్రాలు పరిశీలించి, అధ్యయనం చేయాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన వృద్ధి ప్రణాళికలో ఇతర రాష్ట్రాలకు

తరువాయి 2లో..

## తెలంగాణ రైజింగ్‌కు చేయూతనివ్వండి

**రాష్ట్రంలో సంక్షేమం, సుపరిపాలనకు ప్రాధాన్యం ఇస్తున్నాం**

**2028కి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం**

**హైదరాబాద్‌ను 'డేటా సెంటర్ హబ్'గా మారుస్తాం**

**వికసిత భారత్ లక్ష్యాల సాధనకే 'తెలంగాణ రైజింగ్-2047' విజన్**

**నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

ప్రధాని మోదీతో కరచాలనం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను చూడాలనేది 140 కోట్ల మంది పౌరుల కల. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందితే దేశం వికసిస్తుంది. దాంతో పాటు ప్రతి నగరాన్ని, నగరపాలికను, గ్రామాన్ని అభివృద్ధి చేయడాన్ని మనం లక్ష్యంగా నిర్దేశించుకోవాలి. దీనికి తగ్గట్టుగా మనం పాటుపడితే అభివృద్ధి చెందిన దేశాన్ని చూడడానికి 2047 వరకు నిరీక్షించాల్సిన అవసరం ఉండదని ఆశిస్తున్నా.


**నీతి ఆయోగ్ సమావేశంలో మోదీ**

'నేషన్ ఫస్ట్ - పీపుల్ ఫస్ట్' అనే నినాదంతో మేం ముందుకెళ్తున్నాం. సబర్మతి రివర్‌ఫ్రంట్, గంగా పునరుద్ధరణ మాదిరిగా తెలంగాణలోనూ మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టాలనే ఆలోచన ఉంది. ఓఆర్‌ఆర్, ఆర్‌ఆర్‌ఆర్‌ల మధ్య రేడియల్ రోడ్లు, రాష్ట్రంలో ప్రతిపాదిత డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని మచిలీపట్నం పోర్టుకు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలకమవుతాయి.

**కులగణన చరిత్రాత్మకం...:** తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వే నిర్వహించింది. ఇందుకు దేశవ్యాప్తంగా నిపుణుల సూచనలు తీసుకుని ఉత్తమ విధానాలు రూపొందించాం. ఈ సర్వే ఫలితాల ఆధారంగా బీసీలకు ప్రాతినిధ్యాన్ని పెంచే లక్ష్యంతో మా ప్రభుత్వం శాసనసభలో రెండు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టింది. అందులో ఒకటి... రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో బీసీలకు సీట్లు, నియామకాలు, రాష్ట్ర సర్వీసుల్లోని పోస్టులు, నియామకాల్లో రిజర్వేషన్

తరువాయి 2లో..

## ఈశాన్య భారతం ఓ పవర్‌హౌస్



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**


ఈశాన్య రాష్ట్రాలు గతంలో ఎప్పుడూ లేనంతగా పురోగమిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వైవిధ్యమే ఈశాన్య ప్రాంతానికి అతిపెద్ద బలమన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో రెండు రోజులపాటు జరిగే రైజింగ్ నార్త్‌ఈస్ట్ ఇన్వెస్టర్స్ సదస్సును శుక్రవారం మోదీ ప్రారంభించారు. సదస్సుకు ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు కేంద్ర మంత్రులు, అధికారులు, దౌత్యవేత్తలు తదితరులు తరలివచ్చారు. ముకేశ్ అంబానీ, గౌతం అదానీ, అనిల్ అగర్వాల్ వంటి పారిశ్రామికరంగ దిగ్గజాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. ఈశాన్య భారతం ఒక పవర్‌హౌస్ అని, మనకు అష్టలక్ష్మి వంటిదని అభివర్ణించారు. భారతదేశ సెమీకండక్టర్ వ్యవస్థను బలోపేతం చేయడంలో అస్సాం పాత్ర పెరుగుతోందన్నారు. గతంలో ఈశాన్య ప్రాంతమంటే బాంబులు,

తరువాయి 2లో..

## దేశంలో కొత్త కొవిడ్ వేరియంట్లు.. వెల్లడించిన ఇన్సాకాగ్

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

కరోనా వైరస్ గురించి పూర్తిగా మర్చిపోతున్న తరుణంలో మరోసారి పంజా విసురుతోంది. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వైరస్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం వెల్లడించింది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు



తరువాయి 2లో..

## మీకు కనీస కృతజ్ఞత లేదు..

**సినిమా వాళ్లెవరూ వ్యక్తిగతంగా రావద్దు: డిప్యూటీ సీఎం పవన్**



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

తెలుగు చిత్రసీమలో ఉన్నవారికి ఏపీ ప్రభుత్వం పట్ల కనీస కృతజ్ఞత లేదని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అవుతున్నా తెలుగు సినీ సంఘాల ప్రతినిధులు రాష్ట్రముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఎలా ఛీత్కరించిందో మరిచిపోయారని, కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుందని అన్నారు. మీరు ఇచ్చిన ఈ రిటర్న్ గిఫ్ట్‌ను తగిన విధంగానే స్వీకరిస్తానని అన్నారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. తమ డిమాండ్‌లు నెరవేర్చాలని లేకపోతే, జూన్ 1 నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు బంద్ అంటూ ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు హెచ్చరించిన సంగతి తెలిసిందే. తాజాగా ఫిల్మ్ ఛాంబర్‌లో జరిగిన సమావేశం తర్వాత అలాంటిదేమీ లేదని ప్రకటించిన నేపథ్యంలో పవన్‌కల్యాణ్ ప్రకటన ప్రాధాన్యం

తరువాయి 2లో..

## ఎన్నారైలకూ శ్రీవారి సేవా భాగ్యం

**కొత్తగా 'గోసేవ' అందుబాటులోకి తెస్తాం**

**తితిదే ఈఓ శ్యామలరావు**



**తిరుమల, సిటిజన్ టైమ్స్**

తితిదేలో మరింత పారదర్శకంగా సాంకేతిక సేవలు అమలు చేయనున్నట్లు తితిదే ఈఓ జె.శ్యామలరావు తెలిపారు. శనివారం స్థానిక అన్నమయ్య భవనంలో తితిదే డయల్ యువర్ ఈఓ కార్యక్రమం జరిగింది. ఇందులో అదనపు

తరువాయి 2లో..

## మయన్మార్‌లో ఓడలు మునిగి 427 మంది రోహింగ్యాలు మృతి?



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

మయన్మార్ తీరంలో రెండు ఓడలు మునిగిపోవడంతో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. 427 మంది రోహింగ్యాలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. మే 9, 10వ తేదీల్లో ఈ ఘోర ప్రమాదాలు జరిగినట్లు ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. ఈ విషయం నిర్ధరణ అయితే 'సముద్రంలో చోటుచేసుకున్న అత్యంత విషాదకర ఘటన'గా ఇది మిగిలిపోతుందని ఆందోళన వ్యక్తంచేసింది. ఓడల ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నట్లు ఐరాస అనుబంధ శరణార్థి విభాగం అంచనా వేస్తోంది. తొలి ప్రమాదం మే 9న చోటుచేసుకోగా 267 మందిలో 66 మంది బతికి బయటపడినట్లు ప్రాథమికంగా వెల్లడించింది. మే 10న రెండో నౌక ప్రమాదానికి గురికాగా.. 21 మంది బతికి బయటపడినట్లు

తరువాయి 2లో..

## పోలవరం ప్రాజెక్టు... ఏపీ ప్రతిపాదనపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం

**పోలవరం డెడ్ స్టోరేజీ నీటి ఎత్తిపోతలపై తెలంగాణ అభ్యంతరం**

**గోదావరి బోర్డు, పీపీఏకు తెలంగాణ ఇంజనీర్ ఇన్ చీఫ్ లేఖ**


**కేంద్ర జలసంఘం అనుమతులు లేవన్న తెలంగాణ**

**గోదావరి డెల్టా ప్రయోజనాలకు నష్టమని ఆందోళన**

**ఏపీని అడ్డుకోవాలని సీడబ్ల్యూసీకి తెలంగాణ విజ్ఞప్తి**

**పోలవరం, సిటిజన్ టైమ్స్**

పోలవరం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీ నుంచి నీటి ఎత్తిపోతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్న వార్తలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)తో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ)కి లేఖ రాశారు. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా ఈ లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును చేపట్టాలని చూస్తోందని తెలంగాణ తన లేఖలో ఆరోపించింది. ఈ చర్య వల్ల గోదావరి డెల్టా ఆయకట్టు ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా, పోలవరం ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తోడి వాడుకోవడం అనేది ఎంతమాత్రం సరికాదని స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న ప్రతి నీటిపారుదల ప్రాజెక్టుకు నీటి లభ్యత లేదంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరాలు తెలుపుతోందని, అలాంటిది ఇప్పుడు ఏపీ మాత్రం డెడ్ స్టోరేజీ నుంచి కొత్తగా



తరువాయి 2లో..

## ఎడిటోరియల్

# ఇసుకపైనా మరో సిట్..
# మళ్లీ జగనే టార్గెట్!

మాజీ ముఖ్యమంత్రి జగన్ టార్గెట్ గా కూటమి ప్రభుత్వం అన్ని అస్త్రాలను ప్రయోగిస్తోంది. ప్రస్తుతం దర్యాప్తు జరుగుతున్న లిక్కర్ స్కాంలో జగన్ ను ఎప్పుడైనా అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి లిక్కర్ స్కాంపై వివరాలు సమర్పించినట్లు చెబుతున్నారు. మద్యం స్కాంపై అమిత్ షాతో చర్చించానని చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. దీంతో జగన్ అరెస్టు చేసే అవకాశాలు మరింత ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు వైసీపీ హయాంలో ఇసుక తవ్వకాలపైనా ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇసుక మైనింగులో వేల కోట్ల అక్రమాలు జరిగాయని భావిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు మరో సిట్ వేసింది. వైసీపీ హయాంలో ఇసుక దోపిడీకి పాల్పడ్డారని కూటమి ప్రభుత్వం అనుమానిస్తోంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వంలోని ఇసుక విధానంపై విచారణకు ఆదేశించింది. ఏసీబీ కేసు నమోదు చేయించి గత ప్రభుత్వంలో మైనింగ్ కార్పొరేషన్ మేనేజింగు డైరెక్టరుగా పనిచేసిన వెంకటరెడ్డిని అరెస్టు చేయించిన విషయం తెలిసిందే. ఇక తాజాగా అప్పట్లో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని అరెస్టు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) వేసింది. దీనికి రాయలసీమ జోన్ జాయింట్ డైరెక్టర్ రాజశేఖర్ రావు నేతృత్వం వహిస్తారు. అడిషనల్ ఎస్పీ దిలీప్ కుమార్, డీఎస్పీలు కిశోర్, సుబ్బరాజు, రామక్రిష్ణ, జెస్సీ ప్రశాంతిలను సభ్యులుగా నియమించారు. వీరికి సహాయంగా తొమ్మిది మంది సర్కిల్ ఇన్ స్పెక్టర్లను కేటాయించారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా జోన్లుగా విభజించి దర్యాప్తు చేయనున్నారు. ఏ జోన్ లో ఎన్నిక ఇసుక రీచ్ లు ఉన్నాయి. వాటిలో ఎక్కడెక్కడ ఎవరెవరు ఇసుక తవ్వారు. కాంట్రాక్టు కంపెనీయా లేదా స్థానిక వైసీపీ నాయకులా? అనేది సిట్ తేల్చనుంది. ఇసుక తవ్వకాలకు సహకరించిన మైనింగు అధికారులు, చోద్యం చూసిన సెబ్ అధికారులు, తవ్విన ప్రొక్లయినర్లు, ఇసుక తరలింపునకు వాడిన లారీలు వంటి వివరాలను ఆరా తీయనున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను సైతం ధిక్కరించి రాత్రింబవళ్లూ నదీ గర్భాన్ని గుల్ల చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోందని అంటున్నారు. వైసీపీ హయాంలో ఇసుక తవ్వకాల కాంట్రాక్టులు కంపెనీలు, సబ్ కాంట్రాక్టు తీసుకున్న సంస్థలు, జిల్లాల్లో అడ్డూఅదుపు లేకుండా తవ్వేసిన వైసీపీ నేతల పాత్రపై ఏసీబీ ఇప్పటికే ఆధారాలు సేకరించిందని చెబుతున్నారు. రాష్ట్రంలో నదులు, వాగులు, వంకల నుంచి ఇసుక తవ్వి పొరుగు రాష్ట్రాలకు తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ నేతలు జిల్లాల వారీగా నదులను వాటాలు వేసుకుని తవ్వకుని డబ్బు దండుకున్నారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఇలా దాదాపు రూ.2,566 కోట్ల అవినీతి జరిగిందని ఆధారాలు సేకరించినట్లు ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి. 2021 మే నెలలో మొదలైన ఇసుక అక్రమ తవ్వకాలు వైసీపీ ప్రభుత్వం కొనసాగిన అన్నేళ్లు నిరాటంకంగా సాగించారని ఆరోపిస్తున్నారు.

# ఎన్నారైలకూ శ్రీవారి సేవా భాగ్యం

ఈఓ వెంకయ్య చౌదరితో కలిసి ఈఓ పలు అభివృద్ధి ప్రణాళికలు వివరించారు. ఎన్నారైలూ శ్రీవారి సేవ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, గోమాత సేవ చేసేందుకు కొత్తగా 'గో సేవ'ను అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి: 'తిరుమలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి తితిదే పట్టణ ప్రణాళిక విభాగం ఏర్పాటు చేశాం. మొదటి దశలో శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతిలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండ రామాలయం, తిరుమలలోని ఆకాశగంగ, పాపవినాశనం అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ తయారు చేసేందుకు చర్యలుచేపట్టాం' అని ఈఓ వెల్లడించారు. 14 దేశాల ఎన్నారైలతో వర్చువల్ సమావేశం: శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఈఓ ఆదేశించారు. తితిదే పరిపాలనా భవనంలో శనివారం 14 దేశాలకు చెందిన ఎన్నారైలతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించి, మాట్లాడారు. "వైద్యం, ఐటీ, ఇంజినీరింగ్ తదితర విభాగాల్లో సేవలందించేందుకు ఎన్నారైలు ముందుకు వస్తున్నారు. వారి సేవలను వినియోగించుకునేందుకు ప్రణాళికలు తయారు చేయాలి' అని అధికారులను ఆదేశించారు. 'కొందరి ప్రోద్బలంతోనే తిరుమలలో నమాజు': తిరుమలలోని కల్యాణ వేదికలో ఓ ముస్లిం వ్యక్తి నమాజు చేసిన ఘటనకు సంబంధించి పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడైనట్లు తితిదే ఈఓ జె.శ్యామలరావు తెలిపారు. శనివారం స్థానిక అన్నమయ్య భవనంలో మాట్లాడుతూ.. కొందరి ప్రోద్బలంతోనే సదరు వ్యక్తి కల్యాణ వేదికలో నమాజు చేసినట్లు తేలిందని, దేవాదాయశాఖ చట్టం ప్రకారం నిందితుడిపై చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

## తెలంగాణ రైజింగ్‌కు
# చేయూతనివ్వండి

చట్టం-2025. ఇది విద్యా, ఉపాధిలో బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పిస్తుంది. రెండోది... గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు సీట్ల రిజర్వేషన్ చట్టం. ఇది స్థానిక స్వపరిపాలన సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తుంది. ఈ రెండు బిల్లులను గౌరవ రాష్ట్రపతి ఆమోదానికి కేంద్రానికి నివేదించాం. ఇది తెలంగాణలో సామాజిక న్యాయం సాధనలో కీలక ఘట్టం.

**అన్ని రాష్ట్రాల స్థిరమైన అభివృద్ధితోనే వికసిత భారత్**

సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలన్నీ సమగ్ర, స్థిరమైన అభివృద్ధి సాధిస్తేనే 'వికసిత భారత్' సాకారమవుతుంది. అందులో భాగంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం మద్దతుగా నిలిచి, వాటి సామర్థ్యాలను ఉపయోగించుకోవడం అత్యవసరం. అదే సమయంలో వెనుకబడిన రాష్ట్రాలకు అన్నిరకాలుగా సాయం చేయాలి. ఈ క్రమంలోనే వికసిత భారత్‌కు అనుగుణంగా తెలంగాణ రైజింగ్-2047 కార్యాచరణను మా ప్రభుత్వం చేపట్టింది. మా ఆకాంక్షలు, దృఢ సంకల్పానికి ఈ రోడ్‌మ్యాప్ ప్రతిబింబం. ఇంత సాహసోపేత లక్ష్యాల సాధనకు కేంద్ర సహకారం, భాగస్వామ్యం తెలంగాణకు అత్యంత అవసరం. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి 'తెలంగాణ రైజింగ్' పేరుతో తాము చేపట్టిన కార్యక్రమాలకు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మనదేశం రాష్ట్రాల సమాఖ్య అని... కేంద్రం సహాయ, సహకారాలు లేకుండా రాష్ట్రాల ప్రగతి సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో పేదల సంక్షేమం, సమగ్ర నూతన విధానాల రూపకల్పన, అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక, సుపరిపాలన లక్ష్యాల సాధనకు అత్యధిక ప్రాధాన్యమిస్తామని తెలిపారు. వికసిత భారత్ లక్ష్యసాధనలో తెలంగాణ మొదటి వరుసలో నిలుస్తుందని మాట ఇస్తున్నామన్నారు. శనివారం దిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. "సంక్షేమం, సుపరిపాలనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. 2047 నాటికి మన దేశాన్ని సూపర్‌పవర్‌గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పం స్వాగతించదగింది. కేంద్ర ప్రభుత్వ 'వికసిత భారత్' ప్రణాళిక అభినందనీయం. అదే స్ఫూర్తితో మేం 'తెలంగాణ రైజింగ్-2047' పేరిట విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాం" అని వెల్లడించారు. సీఎం ఇంకా ఏమన్నారంటే... "మన దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఆర్థిక, పాలనాపరమైన ప్రాధాన్యాలపై చర్చించేందుకు ఇక్కడ సమావేశమయ్యాం. ఈ రోజు మనం చేసే చర్చలు దేశ అభివృద్ధి, సంక్షేమంపై దీర్ఘకాల ప్రభావం చూపుతాయి. మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధిలో 2047 నాటికి హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరాల సరసన నిలబెట్టాలనే లక్ష్యంతో తొలి అడుగుగా గత ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్‌లలో పర్యటించి రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించాం. మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టులు ప్రస్తుతం ప్రణాళిక దశలో ఉన్నాయి. హైదరాబాద్‌ను డేటాసెంటర్ల హబ్‌గా మారుస్తాం. విద్య, వైద్యంలో నాణ్యమైన సేవలందించేందుకు కృషి చేస్తున్నాం.

**ఉగ్రవాదంపై పోరుకు సంపూర్ణ మద్దతు...:** ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించినందుకు ప్రధాని మోదీకి, సైన్యానికి అభినందనలు. ఉగ్రవాదంపై పోరులో భాగంగా సాయుధ దళాలు చేపట్టే ప్రతీ చర్యకు మా సంపూర్ణ మద్దతు ఉంటుంది. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో దేశానికి చిరస్మరణీయ విజయం అందించిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దృఢ నాయకత్వాన్ని ఈ సమయంలో గుర్తు చేసుకోవడం సముచితం.

**ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ...:** ట్రిలియన్ డాలర్ల 'స్థూల జాతీయోత్పత్తి'(జీఎస్‌డీపీ) సాధించే రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మొదటి స్థానంలో ఉండాలని కోరుకుంటున్నా. రానున్న 15 ఏళ్లలో ఇది సాధ్యమవుతుందని నిపుణుల అంచనా. అయితే, పదేళ్లలోపే లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్పంతో తెలంగాణ ఉంది. గత మూడు దశాబ్దాలుగా తెలంగాణ ప్రాంత అభివృద్ధి దేశంలోనే అత్యంత వేగంగా ఉంది. ప్రతి ఆరేళ్లకు ఒకసారి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని రెట్టింపు చేసే సామర్థ్యాన్ని స్థిరంగా కొనసాగించాం. ఇదే ఊపుతో ప్రస్తుత దశాబ్దంలోనే తెలంగాణ జీఎస్‌డీపీని ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళతాం.

**మహిళా సాధికారికతకు కట్టుబడి ఉన్నాం...:** మహిళా సాధికారికత... ఆర్థికాభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయంతో ముడిపడింది. మహిళా సంఘాలకు పెట్టుబడులు సమకూరిస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలంగాణ దృఢంగా విశ్వసిస్తోంది. అందుకే 'ఇందిరా మహిళా శక్తి మిషన్'ను ప్రారంభించాం. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల్లో ప్రస్తుతం 66 లక్షల మంది సభ్యులుండగా కోటికి పెంచడానికి కృషి చేస్తున్నాం. ఈ సంఘాలకు వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్లను కేటాయించాం. వారి ద్వారా 600 బస్సులను రాష్ట్ర ఆర్టీసీకి లీజుకు ఇప్పిస్తున్నాం. పెట్రోల్ పంపు డీలర్‌షిప్‌లను కేటాయిస్తున్నాం. హైదరాబాద్ శిల్పారామంలోని నైట్ బజార్‌లో 106 మహిళా శక్తిబజార్లను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించాం. ఈ క్రమంలో ఇప్పటివరకు రూ.510 కోట్ల విలువైన 27,303 పనులు పూర్తయ్యాయి.

# మీకు కనీస కృతజ్ఞత లేదు..

సంతరించుకుంది.

**గత ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులు మర్చిపోయారా?**

"ఆంధ్రప్రదేశ్‌లో సినిమా పరిశ్రమను అభివృద్ధి చేయాలని, ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా, ఒక్కసారైనా గౌరవ సీఎం చంద్రబాబును కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం ఒక్కసారి కూడా రాలేదు. 'అందరూ కలిసి రావాలి' అని పిలుపునిచ్చినా సానుకూలంగా స్పందించలేదు. అగ్ర నటులు, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఏ విధంగా ఛీత్కరించుకుందో అందరూ మర్చిపోయారు. నాటి ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో ఎన్ని ఇబ్బందులు పెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా"

**ఇక వ్యక్తిగతంగా రావద్దు**

"ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు' అని చెప్పాను. అయినా, ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకి అర్జీలు ఇస్తూ వచ్చారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూనే ఉంది. మీరు ఇచ్చిన ఈ రిటర్న్ గిఫ్ట్‌ను తగిన విధంగానే స్వీకరిస్తా. ఇక నుంచి వ్యక్తిగత విజ్ఞాపనలు, చర్చలకు తావులేదు. సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తా. వాటినే సంబంధిత విభాగాలకు పంపిస్తా" అని ఉప ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్ర పరిశ్రమపై తన అభిప్రాయాన్ని ఘాటుగా ప్రకటన రూపంలో తెలియజేశారు.

**రాష్ట్రంలో థియేటర్లు, మల్టీప్లెక్స్‌లపై పవన్‌కల్యాణ్ ఆరా**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సినిమా థియేటర్ల నిర్వహణ, ప్రేక్షకులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యవేక్షణలో సంబంధిత శాఖలతో చర్చించారు. ప్రేక్షకుల నుంచి ప్రభుత్వానికి తరచూ వస్తున్న ఫిర్యాదుల్లో సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలు అత్యధికంగా ఉండటం, మంచి నీళ్ల సదుపాయం కూడా సక్రమంగా లేకపోవడం. వీటిపైనా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయనున్నారు. విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, రాజమహేంద్రవరం, గుంటూరు, కాకినాడ, తిరుపతి తదితర నగరాల్లో ఉన్న మల్టీప్లెక్స్‌ల నిర్వహణ వాటిలోని టికెట్ ధరలు, ఆహార పదార్థాల ధరలపై కూడా దృష్టి సారించనున్నారు. సినిమా రూపకల్పన నుంచి వాణిజ్యం వరకూ 24 విభాగాల్లో నైపుణ్యాల పెంపుదల, అధునాతన సాంకేతికత వినియోగంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని పవన్‌కల్యాణ్ యోచిస్తున్నారు.

# రాష్ట్రాభివృద్ధికి చతుర్ముఖ వ్యూహం

కూడా ఉపయోగపడే అనేక అంశాలు ఉండవచ్చు," అని పేర్కొన్నట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 22, 2025న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు నివాళులర్పించారు. ఆపరేషన్ సిందూర్‌లో సాయుధ బలగాలు సాధించిన విజయాన్ని ఆయన అభినందించారు. సంక్షోభ సమయంలో ప్రధాని మోదీ కనబరిచిన దృఢమైన నాయకత్వాన్ని, దేశ స్వావలంబన, స్థితిస్థాపకతను చంద్రబాబు ప్రశంసించారు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో పదో స్థానం నుంచి నాలుగో స్థానానికి చేర్చడంలో ప్రధాని మోదీ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. డిజిటల్ ఇండియా, జీఎస్టీ, స్టార్టప్ ఇండియా, పీఎం గతిశక్తి, జల్ జీవన్ మిషన్ వంటి పరివర్తనాత్మక సంస్కరణలు భారతదేశ అభివృద్ధి స్వరూపాన్నే మార్చేశాయని ఆయన కొనియాడారు. సరైన సమయంలో సరైన నాయకుడు ఉండటం దేశాన్ని ప్రతిష్ఠాత్మక లక్ష్యాల దిశగా నడిపించడంలో కీలకమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. "వికసిత భారత్ ట2047 కోసం వికసిత రాజ్యాలు" అనే ప్రధాన అజెండాతో ఈ సమావేశం జరిగింది. శతాబ్ది ఉత్సవాల నాటికి భారతదేశాన్ని సుసంపన్నమైన, సమ్మిళిత, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చర్చలు జరిగాయి. వ్యవస్థాపకత, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిని వేగవంతం చేయడం, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చడం వంటి అంశాలపై మండలి సభ్యులు చర్చించారు. సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తూ, జాతీయ అభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా సామూహిక ప్రగతికి సంబంధించిన కీలక నిర్ణయాలు, ఫలితాలను సమీక్షించినట్లు సమాచారం.

**స్వర్ణాంధ్ర ట2047 దార్శనికత, ఉప బృందాల ప్రతిపాదన:**

ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, "స్వర్ణాంధ్ర ట2047" దార్శనికతలో భాగంగా, 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం, ప్రైవేటు రంగం, పౌరుల భాగస్వామ్యంతో కూడిన వినూత్నమైన "పి4 నమూనా"ను అనుసరిస్తున్నామని, దీని ద్వారా బలహీన కుటుంబాలకు అండగా నిలిచి, వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపడతామని వివరించారు. వికసిత భారత్ ట2047 లక్ష్య సాధనను వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి రాష్ట్రాలతో మూడు నిర్దిష్ట ఉప-బృందాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించారు.

1. జీడీపీ వృద్ధి ఉప-బృందం: పెట్టుబడులు, తయారీ రంగం, ఎగుమతులు, ఉద్యోగ కల్పనను ప్రోత్సహించడం దీని లక్ష్యం. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టులకు కేంద్రం నుంచి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) అవసరమని సూచించారు.

2. జనాభా నిర్వహణ ఉప-బృందం: భారతదేశ జనాభా ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకుంటూనే, భవిష్యత్తులో ఎదురయ్యే వృద్ధాప్యం, తక్కువ జననాల రేటు వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి ఈ బృందం తోడ్పడుతుంది.

3. సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత పాలన ఉప-బృందం: కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు, డిజిటల్ వేదికల వినియోగంతో రియల్ టైం, పౌర కేంద్రీకృత పరిపాలనను అందించడంపై ఈ బృందం దృష్టి సారిస్తుంది. ఈ ప్రతిపాదనల ద్వారా దేశాభివృద్ధిలో రాష్ట్రాల క్రియాశీల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించవచ్చని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొదటి పేజీ తరువాయి

## దేశంలో కొత్త కొవిడ్ వేరియంట్లు..
# వెల్లడించిన ఇన్సాకాగ్

ఏప్రిల్‌లో బయటపడగా.. ఎల్ఎఫ్.7 కు సంబంధించి నాలుగు కేసులు మేలో గుర్తించినట్లు తెలిపింది. అవి తమిళనాడు, గుజరాత్‌లో నమోదయ్యాయి. దిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులను గుర్తిస్తున్నారు. మూడేళ్లలో తొలిసారి దిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో అన్ని ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. ఇటీవల కాలంలో ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. దిల్లీలో కేసులతో అక్కడి భాజపా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, టెస్టింగ్ కిట్స్, వ్యాక్సిన్ల లభ్యత సరిచూసుకోవాలని సూచించింది. వివిధ రకాల శ్వాసకోశ వైరస్ కేసుల వివరాలను పొందుపర్చాలని ఆదేశించింది. వైరస్ వేరియంట్లలో కలిగే మార్పులు ప్రస్తుత వ్యాప్తికి సంబంధం ఉందని, దీంతోపాటు ఇమ్యూనిటీ తగ్గడం కూడా మరో కారణంగా పేర్కొంది. అయితే, ప్రస్తుతం ఆసియా దేశాల్లో కొవిడ్ వ్యాప్తికి కారణంగా భావిస్తున్న జేఎన్.1 రకం 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్' మాత్రమేనని, ఆందోళన కలిగించే రకం కాదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇదివరకే స్పష్టం చేసింది.

## ఈశాన్య భారతం
# ఓ పవర్‌హౌస్

తుపాకులు, రాస్తారోకోలకు మారుపేరుగా ఉండేదని, దీనివల్ల స్థానిక యువత చాలా అవకాశాలు కోల్పోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్దకాలంలో ఈశాన్య యువత హింసను విడిచిపెట్టినట్లు ప్రధాని తెలిపారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం లేదన్నారు. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఈశాన్య ప్రాంతాన్ని అవకాశాల భూమిగా మార్చడం లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల కీలక వాటాదారులు, పెట్టుబడిదారులు, విధాన రూపకర్తలు ఒకే వేదిక మీదకు వచ్చారన్నారు. పర్యాటకంతోపాటు వివిధ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడంపై సదస్సు ప్రధానంగా దృష్టి సారించింది.

**మోదీకి సెల్యూట్ చేస్తున్నా: ముకేశ్ అంబానీ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ సదస్సులో ప్రశంసలు కురిపించారు. 'ఆపరేషన్ సిందూర్' విజయంలో ప్రధాని నాయకత్వ పటిమను కొనియాడుతూ.. సెల్యూట్ చేస్తున్నా అన్నారు. ఉగ్రవాదంపై భారత్ ఐకమత్యం, స్థిరత్వం, దృఢ సంకల్పంతో పోరాడుతోందన్నారు. మన సాయుధ దళాల శౌర్య పరాక్రమాలకు గర్వపడుతున్నట్లు తెలిపారు.

## మయన్మార్‌లో ఓడలు మునిగి
## 427 మంది రోహింగ్యాలు మృతి?

సమాచారం. వాస్తవానికి రోహింగ్యాలు.. మయన్మార్‌లో నివసిస్తుంటారు. కానీ, సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకుగానూ లక్షలాది రోహింగ్యాలు 2017లో బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. మయన్మార్‌లో గతేడాది సైనిక తిరుగుబాటు అనంతరం.. వారి వలసలు మరింత పెరిగాయి. దీంతో దక్షిణ బంగ్లాదేశ్‌లోని శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి. అక్కడి పరిస్థితులూ క్షీణించడంతో వారంతా.. ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేందుకు వలసబాట పడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు.

## పోలవరం ప్రాజెక్టు... ఏపీ ప్రతిపాదనపై
## తెలంగాణ తీవ్ర అభ్యంతరం

ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసమని ఈఎన్‌సీ తన లేఖలో ప్రశ్నించారు. డెడ్ స్టోరేజీ నుంచి నీటిని ఎత్తిపోయడం అనేది సీడబ్ల్యూసీ గతంలో జారీ చేసిన అనుమతులకు కూడా పూర్తిగా విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ విషయంలో కేంద్ర జల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేయకుండా నిరోధించాలని తెలంగాణ డిమాండ్ చేసింది. పోలవరం నుంచి డెడ్ స్టోరేజీ నీటిని ఎత్తిపోసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా చూడాలని కోరింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర జల సంఘం గతంలో ఇచ్చిన అనుమతులకు కూడా ఈ ప్రతిపాదన వ్యతిరేకంగా ఉందని ఆయన తన లేఖలో పునరుద్ఘాటించారు. తక్షణమే గోదావరి నదీ యాజమాన్య బోర్డుతో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీ జోక్యం చేసుకుని, ఈ వివాదాస్పద ప్రతిపాదనపై ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగకుండా అడ్డుకోవాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.


# విద్యార్థుల ప్రతిభకు, ఉపాధ్యాయురాలి ప్రోత్సాహం

### చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో 10తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి, ఉపాధ్యాయురాలు ప్రోత్సాహక బహుమతి అభినందనలు తెలియజేసిన ప్రధానో పాధ్యాయుడు గొట్టేటి రవి




**మధురవాడ, సిటిజన్ టైమ్స్, మే 24:**
చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో 2025 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 584 మార్కులతో పాఠశాల లో ప్రథమ స్థానం పొందిన సోపేటి శిరీష కు 10వేల రూ.. నగదు బహుమతిని పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుని అల్లు వెంకట సుజాత శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టేటి రవి సమక్షంలో అందజేశారు.విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలోనే తను బోధిస్తున్న తరగతుల నుండి పాఠశాలలో ప్రథమ స్థానం పొందితే నగదు బహుమతిని అందజేస్తానని విద్యార్థులను ప్రోత్సహించారు. ఆమె బోధించిన తరగతి నుండే శిరీష ప్రథమంగా నిలవడం తనకు ఎంతగానో ఆనందాన్నిచ్చిందని ఉపాధ్యాయురాలు అల్లు వెంకట సుజాత అన్నారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గొట్టేటి రవి మాట్లాడుతూ గత ఏడాది కూడా ఉపాధ్యాయిని సుజాత పాఠశాల ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారని, ఇది విద్యార్థులకు ప్రోత్సాహంతో పాటు ఉపాధ్యాయుల సంతృప్తిని,విద్యార్థులపై చూపుతున్న వాత్సల్యానికి నిదర్శనమని అన్నారు. విద్యార్థిని శిరీష ను, ఉపాధ్యాయురాలు సుజాత ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# విశాఖ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావుకి శుభాకాంక్షలు తెలిపిన ఏక్యూజె కాలేజీ అధినేత



**సీతమ్మధార, సిటిజన్ టైమ్స్, మే 24:**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్తగా నియమితులైన మొల్లి అప్పారావు కి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు,ఏక్యూజె కాలేజ్ అధినేత, ఐ.హెచ్.ఫరూకీ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఫరూక్ మాట్లాడుతూ మీకు జగన్మోహన్ రెడ్డి ఇంకా గొప్పగా ప్రజలకు సేవ చేయడానికి మంచి అవకాశాన్ని ఇచ్చారని కొనియాడారు.తూర్పు నియోజకవర్గంలో ఉన్న మైనార్టీ సోదర,సోదరీమణులు మీకు అండగా ఉంటారని,వారి యొక్క కష్టసుఖాలలో మీరు తోడుగా ఉండాలని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఎంప్లాయిస్ - పెన్సనర్స్ అధ్యక్షులు దేవరకొండ మార్కండేయులు (ఇబ్రహీం),పీతల గోవింద్ ,ఎం.డి మక్బూల్ ,జహంగీర్ ,షకీనా ,మహమద్ ఫిరోజ్ ,గౌషీ ,అజీజ్ ,ఎస్.కే.బాషా ,నిజాముద్దీన్ గారు,బాజీ,బాబుజీ ,మదర్శ ,జాకీర్ ,బాషా ,అలీ ,అబ్బాస్ ,అమన్ పాల్గొన్నారు.

# 27న బొబ్బిలిపులి ఆడియో విడుదల

**గోపాలపట్నం , సిటిజన్ టైమ్స్, మే 24:**
ఈనెల 27న బొబ్బిలిపులి ఆడియో విడుదల ఉదయం 9 గంటలకు ఉంటుందని, ఈ సందర్భంగా ప్రకటించారు. అన్యాయాన్ని సహించడు, అక్రమాలను ఒప్పుకోడు, ఎదుటి వారు ఎవరైనా ప్రశ్నిస్తూ ముందుకు కదులుతానని బి.వి.రామ్ ప్రకటించారు. ప్రజా ప్రగతి కొరకే నా ఈ పోరాటం, వంద మంది దాడి తో బి.వి.రామ్ ని హతమార్చారు. ఈ కొత్త బి.వి.రామ్ ప్రజలకు అన్నగా, తమ్ముడి, ప్రతి ఇంటి పెద్ద కొడుకుగా, మానవుడిగా "బొబ్బిలిపులి" ఎన్టీఆర్ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

# రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ సులభతరం దిశగా సాఫ్ట్వేర్ అభివృద్ధి

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని

**ఎంవీపీ కాలనీ , సిటిజన్ టైమ్స్, మే 24:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల ప్రక్రియను సులభతరం చేసేందుకు గాను ఎన్నికల నియమ నిబంధనలను ప్రకారం సాఫ్ట్వేర్ ను అభివృద్ధిచేసే దిశగా ప్రణాళికలు చేపడుతున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పేర్కొన్నారు. శనివారం ఆమె జీవీఎంసీ అధికారులతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికలలో , ఓటర్ల నమోదు,ఓటర్ల లిస్ట్ తయారీ, సంబంధిత పోలింగ్ స్టేషన్లు, పోటీ చేయు అభ్యర్థుల వివరాలు,నామినేషన్ల జాబితా, ఎన్నికలకు సంబంధించిన తదితర ప్రక్రియలను సులభతరం చేసేందుకు గాను ఆన్లైన్ సాఫ్ట్వేర్ అభివృద్ధి చేయడం జరుగుచున్నదని, అందుకు సంబంధించిన వివరాలతో కూడిన సాఫ్ట్వేర్ అప్లికేషను ను వివరించి వాటిపై మరిన్ని అవగాహనపరమైన సలహాలను, సూచనలను తీసుకునేందుకు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికల నిర్వహణ నుండి తీసుకునేందుకుగాను ఈ సమావేశం ముందుగా జీవీఎంసీ లో ఏర్పాటు చేయడమైనదని అన్నారు. అందుకు సంబంధించిన సాఫ్ట్వేర్ ఆన్లైన్ అప్లికేషన్ లో ఎన్నికలు నిర్వహించు ఎలక్షన్ కమిషనర్, సిడిఎంఏ, కమిషనర్లు,అధికారులు , సిబ్బంది , ఓటర్ పోర్టల్ , పోటీచేయు అభ్యర్థుల పోర్టల్, యొక్క లాగిన్ , వినియోగించు ప్రక్రియ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు.ఈ సాఫ్ట్వేర్ నందు 1200 మందికి ఒక పోలింగ్ స్టేషన్ తయారీ , వివరాలు, రూట్ మ్యాప్ కేటాయింపు, ఓటర్ లిస్ట్ తయారీ, ఓటరు , పోటీచేయు అభ్యర్థులు స్వయంగా తన పేరును తెలుసుకోవచ్చని, ఓటర్



డోర్ నెంబర్ సవరణ, ఓటర్ వేకెన్సీ, చనిపోయిన,డిస్ క్వాలిఫై వివరాలు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలు , పోలింగ్ స్టేషన్ల వివరాలు, పోటీ చేయు అభ్యర్థులు పేర్లు, రిజర్వేషన్లు, ఎన్నికల గుర్తులు కేటాయింపు తదితర ఎన్నికలకు సంబంధించిన నిర్వహణ వివరాలు చాలా సులభతరం చేసేందుకు గానూ ,ఈ సాఫ్ట్వేర్ అభివృద్ధి వలన ఎన్నికల నిర్వహించు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సమయం వృధా కాకుండా అన్ని వివరాలను వెంటనే సులభంగా లభించే విధంగా ఈ వెబ్సైటు సాఫ్ట్వేర్ అభివృద్ధి చేయడం జరుచున్నదన్నారు. ఇందుకు సంబంధించి సలహాలను, సూచనలను అధికారులను అడిగి తెలుసుకుని , సాఫ్ట్వేర్




అభివృద్ధి జరిగి ప్రవేశపెట్టిన తర్వాత ఎన్నికల నిర్వహణను సంబంధిత కార్పొరేషన్లు,మున్సిపాలిటీలు, పంచాయతీలు సులభంగా జరుపుకోవచ్చునని ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలియజేశారు. అనంతరం సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ కు సంబంధించిన అప్లికేషన్ పూర్తి వివరాలను స్టేట్ ఎలక్షన్ కమిషన్ సెక్షన్ ఆఫీసర్ కే.ఎన్. కుమార్ పిపిటి ద్వారా అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్. వర్మ, అందరు జోనల్ కమిషనర్లు, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిసిపి రామ్మోహన్రావు, అందరు ఏసీపీలు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమణలు స్వాదీనంపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశం



**పాడేరు,సిటిజన్ టైమ్స్, మే 24:**
ప్రభుత్వ భూముల ఆక్రమణలను స్వాదీనం పై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. ఆక్రమణల దారులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. శనివారం కలెక్టరేట్ నుండి తాహశీలద్దారులు, ఎంపిడి ఓలు, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి, మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. బంజరు భూములు, ప్రభుత్వ భూములు, నీటి పారుదల భూములు, చెరువులు ఆక్రమణలను ఈనెల 31లోగా గుర్తించి రిపోర్టులు సమర్పించాలని చెప్పారు. ఆక్రమణదారులకు ఫారం 7, నోటీస్ జారీ చేయాలని సూచించారు. స్పీకింగ్ ఆర్డర్లు సిద్దం చేయాలన్నారు. స్పీకింగ్ ఆర్డర్ జారీ చేసాక ఎన్ని రోజుల్లో తొలగిస్తారని తాహశీల్దారులను ప్రశ్నించారు. ఎల్టి ఆర్ చట్టం ప్రకారం ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పునరావాస పనులు వేగవంతం చేయండి**

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాస పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోలవరం పునరావాస పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ వారం రోజుల్లో పునరావాస కాలనీలకు 12 గ్రామాలను తరలించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలను ఎం. బుక్ నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, పోలవరం ప్రాజెక్టు పరిపాలనాధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్లు శౌర్యమన్ పటేల్ కల్పశ్రీ, చింతూరు పి ఓ అపూర్వ భరత్, డి ఆర్ ఓ కె. పద్మలత, 22 మండలాల తాహశీల్దారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీంల గోదాము తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పాడేరు, సిటిజన్ టైమ్స్, మే 24**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీ ఎం ల గోదామును జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ దినేష్ కుమార్ శనివారం తనిఖీ చేసారు. గోదాములకు వేసిన సీళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలవారీ తనిఖీలలో భాగంగా ఈవీ ఎం గోదాలములు సందర్శించామన్నారు. భద్రతా సిబ్బంది నిరంత అప్రమత్తంగా ఉంటూ గోదాలములకు కాపలా కాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత, తాహశిల్దారు వి. త్రినాధరావు నాయుడు, వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# జాతీయ స్థాయిలో సత్తా చాటిన కుడో క్రీడాకారులు అభినందించిన కెఎన్ఆర్






**గాజువాక,సిటిజన్ టైమ్స్, మే 24:**
ఈనెల 16 నుంచి 20 వరకు మహారాష్ట్ర పూణే(హవేలీ)లో జరిగిన మాడవ జాతీయ స్థాయి కుడో మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ లో ఆంధ్ర క్రీడాకారులు సత్తా చాటారు.ఏపీ నుంచి వెళ్లిన 21 మందిలో 11 మంది మెడల్స్ సాధించగా అందులో 9 మంది విశాఖకు చెందిన వారు కావడం విశేషం.కాగా క్రీడలో సత్తా చాటిన వారికి గాజువాకలో కుడో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా మెడల్స్ అందజేసి వారిని సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే క్రీడలపై మక్కువ చూపుతూ జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం అభినందనీయం అన్నారు. వీరంతా వచ్చే అక్టోబర్ నెలలో సూరత్ లో జరగనున్న అంతర్జాతీయ కుడో ఛాంపియన్ షిప్ కు ఎంపికయ్యారని తెలిపారు.విశాఖ నగరం అంతర్జాతీయ క్రీడలకు వేదిక కానుందని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆలూరి శశిధర్,సెక్రటరీ బి.రవిబాబు, కోశాధికారి ఎ.అనూరాధ,సెలెక్షన్ కమిటీ ఇంచార్జ్ పి.రమణ(ఎక్స్ ఆర్మీ), కోచ్ లు యశ్వంత్,రామకోటి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు టి.షన్ముఖ్,ఎస్.తేజ,కె.సిరి షణ్ముఖ,కె.లాస్య రామ,కేడీ తేజ్ లు గోల్డ్ మెడల్స్ సాధించగా ఆర్.దుర్గా ప్రశాంత్,కె.శ్రీకృష్ణ,పి.సాయి హనీష్,ఎస్.రోహిణి,ఎం. పూర్వజాశ్రీ బ్రాంజ్ మెడల్స్,ఆర్ఎస్డి హర్షవర్ధన్ సిల్వర్ మెడల్ సాధించాడు.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం

**పెందుర్తి , సిటిజన్ టైమ్స్, మే 24:**
ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింప జేశారు నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచ రాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన పుణ్యాహ వచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కంకణ ధారణ నూతన యజ్ఞోపవీత సమర్పణ,జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు శేషవస్త్రాలు స్వామివారి ప్రసాదాలను అందజేశారు అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.



# జర్నలిస్టుల పిల్లల ఫీజుకు వాసుపల్లి రూ.10,000 సాయం

## మీడియాకిచ్చిన హామీలు అమలు చేయాలి -మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

**అల్లిపురం, సిటిజన్ టైమ్స్, మే 24:**

మైనార్టీ వర్గానికి చెందిన రిపోర్టర్ భాష కుమార్తె కళాశాల ఫీజు నిమిత్తం రూ.5000లు, మరొక ప్రముఖ జర్నలిస్టుకి రూ.5000లు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ సహాయం అందజేశారు. ఆశీలమెట్ట దక్షణ వైసిపి పార్టీ కార్యాలయంలో సొంత నిధులతో రూ.10,000ల మొత్తాన్ని ఆర్థిక సాయం చేశారు. జర్నలిస్టుల కోసం వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న సహాయ సహకారాలు పట్ల ప్రశంసలు అందుకుంటున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వేత్తగా పిల్లల ఉన్నత చదువులు అభ్యసించాలని వారి విద్య కోసం తోచిన ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. సమాజ శ్రేయస్సు కోరుతూ నిరంతరం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు



చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వారికి కనీసం అక్రిడేషన్ లాంటి గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పాత్రికేయులకు ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల ముందు జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని వాసుపల్లి కోరారు. లేని పక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని వాసుపల్లి తెలిపారు. కార్యక్రమంలో 30వ వార్డ్ అధ్యక్షుడు దశమంతల మాణిక్యాలరావు, సౌత్ బూత్ కమిటీ 39 వ వార్డు అధ్యక్షులు ముజుబ్ ఖాన్, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి క్రాస్ రోడ్డులో ప్రమాదాల భయం

### ఎల్ఎన్టి కాంక్రీట్ వాహనాల నిర్లక్ష్యం వల్ల బైక్ ప్రయాణికుల అవస్థలు




**భీమిలి, సిటిజన్ టైమ్స్, మే 24:**

భీమిలి క్రాస్ రోడ్డు వద్ద బొడ్డపాలెం పరిధిలో నిరంతరం సంచరిస్తున్న ఎల్ఎన్టి కాంక్రీట్ మిక్సర్ వాహనాల వల్ల స్థానికులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. ఈ వాహనాల నుంచి రోడ్డుపైకి జారిపడుతున్న కాంక్రీట్ పిక్కల వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రతీరోజూ ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు రోడ్డుపై ఉన్న కంకర, గట్టిపడిన కాంక్రీట్ మిశ్రమాన్ని తప్పించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు బైక్‌లు జారిపడి కిందపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. కొన్ని కేసుల్లో ప్రయాణికులు గాయాలతో ఆసుపత్రికి కూడా వెళ్లాల్సి వచ్చింది. స్థానికులు చెబుతున్నదాని ప్రకారం, ఈ సమస్యపై సంబంధిత అధికారులకు పలుమార్లు సమాచారం అందించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ట్రాఫిక్ పోలీసులు కూడా ఈ రహదారి పై పర్యవేక్షణను ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదకర స్థితిలో ఉన్న ఈ రహదారి పరిస్థితి మెరుగుపర్చాలంటే, ఎల్ఎన్టి వాహనాలపై నియంత్రణ విధించి, కాంక్రీట్ వేసే ప్రదేశాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజల ప్రాణాలు ముఖ్యమని గుర్తించి సంబంధిత సంస్థలు స్పందించాల్సిన సమయం ఆసన్నమైందని స్థానికులు అంటున్నారు.

# కడపలో మహానాడు వాయిదా వేయాలని విజ్ఞప్తి

### జాయింట్ కలెక్టర్‌ను కలిసిన వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు





**సిటిజన్ టైమ్స్ వై. ఎస్. ఆర్. కడప మే 24.**

రాష్ట్రంలో మరియు దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, కడపలో జరగనున్న మహానాడు సభను వాయిదా వేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ పి. రవీంద్రనాథ్ రెడ్డి, మరియు మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్.బి. అంజాద్ భాషా, ఈరోజు కడప కలెక్టరేట్‌కి వెళ్లి జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ ఐఏఎస్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.జ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున జరిగే సభలు, సమావేశాలు ఈ పరిస్థితుల్లో ప్రజలకు ప్రమాదకరమవుతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ మహానాడు సందర్భంగా కరోనా వ్యాపించే అవకాశం ఉన్నందున వాయిదా వేసుకోవాలని కోరిన నాయకులు, ప్రభుత్వం కూడా కరోనా మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, మాజీ టిటిడి బోర్డు మెంబర్ యానాదయ,మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోలీసు అనిల్ కుమార్, కార్పొరేటర్లు పాకా సురేష్, మహమ్మద్ షఫీ, బాలస్వామి రెడ్డి, శ్రీరంజన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, నాయకులు వినోద్ కుమార్, నిరంజన్ రెడ్డి, రఘునాథ్రెడ్డి, షఫీ, తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ జయంతిని తెలుగువారి ఆత్మగౌరవ దినోత్సవంగా ప్రకటించాలి

**ఇకపై ప్రజల కోసం పూర్తిగా పనిచేస్తా...**
**తెలుగు శక్తి పంథా మారుస్తా**
**27న బొబ్బిలిపులి ఆడియో విడుదల**
**తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలబడితే.. తెలుగుజాతి ప్రతిష్టని ప్రపంచ స్థాయికి చంద్రబాబు తీసుకెళ్లారు**
**- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**





**విశాఖపట్నం,**

ఎన్టీఆర్ జయంతిని "తెలుగువారి ఆత్మగౌరవ దినోత్సవంగా" ప్రకటించాలని, ప్రభుత్వం పరంగా దీనిని నిర్వహించాలని, దీనిపై ప్రభుత్వం సోమవారం లోగా జీఓ విడుదల చేయాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఏ జిల్లా మహానాడులోను దీనిపై తీర్మానం చేయలేదన్నారు. ఈ ఏడాది అయినా ప్రకటించాలని బి.వి.రామ్ కోరారు. ఇది తెలుగు ప్రజల అందరి కోరికని తెలిపారు. శనివారం హోటల్ మేఘాలయ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను ఎన్టీఆర్ వీరాభిమానినని, అదేవిధంగా చంద్రబాబు అంటే కూడా తనకు గౌరవం ఉందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలబడితే, తెలుగుజాతి ప్రతిష్టని ప్రపంచ స్థాయికి చంద్రబాబు తీసుకెళ్లారన్నారు.

ఇకపై ప్రజల కోసం పూర్తిగా పనిచేస్తాను, తన పంథా మారుస్తానని, కొత్త బి.వి.రామ్ ని ఇకపై చూస్తారన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ఉంటుందన్నారు. 1982లో తెలుగు వారిని మద్రాసీ అని, ఇడ్లీ సాంబార్ అని హేళనచేసేవారన్నారు. అది చూసి భరించలేక ఎన్టీర్ పార్టీ పెట్టి మాకు తెలుగుజాతి ఉంది , ప్రత్యేక రాష్ట్రం ఉందని ఇందిరాగాంధీ ని ఎదిరించి తెలుగువారి పౌరుషాన్ని అనాడే చాటారు. ఇప్పటికీ ఆయన్ని పార్టీలకు అతీతంగా గౌరవిస్తారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆత్మగౌరవ దినోత్సవం పాటిస్తే తెలుగువారి గౌరవం మరింత పెంచినట్లు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్ మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్



**శ్రీకాకుళం, సిటిజన్ టైమ్స్, మే 24::**

జిల్లా కేంద్రంలో గల ఆర్టీసీ కాంప్లెక్స్ లో మౌలిక సదుపాయాలు మరింత మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆర్టీసి కాంప్లెక్సున్ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన కాంప్లెక్స్లో మరుగుదొడ్లు, తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలను పరిశీలించి ఆర్టీసీ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మరికొన్ని చోట్ల తాగునీటి సదుపాయాన్ని కల్పించాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు ప్రయాణీకులకు బస్సుల సమయాలను తెలియచేసే సమాచార పట్టికలను పరిశీలించారు. ప్రయాణీకులతో బస్ స్టేషన్లో గల సౌకర్యాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్టీసీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా రవాణా అధికారి ఆకాశపు విజయకుమార్, ఒకటి, రెండవ డిపో మేనేజర్లు అమర సింహుడు, శర్మ, సూపర్ వైజర్లు,యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

జగదాంబ, సిటిజన్ టైమ్స్, మే 24:

ఆదివారం వివిధ జరగనున్న యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. శనివారం మధ్యాహ్నం ఏవీఎన్ కళాశాల, ప్రభుత్వ మహిళా కళాశాలలో ఏర్పాటు చేస్తున్న కేంద్రాలతో పాటు, వివిధ కేంద్రాలను సందర్శించి ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. లోపభూయిష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ క్రమంలో ఏవీఎన్ కళాశాలలో జరుగుతున్న ఇన్విజిలేటర్ల శిక్షణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు.





# రెండు రోజుల్లో పిచ్చమ్మకు న్యాయం చేయకపోతే చలో మహానాడు..




**సిటిజన్ టైమ్స్ వై. ఎస్. ఆర్. కడప మే 24.**

దళిత వృద్ధురాలు పిచ్చమ్మ కు న్యాయం చేయడంలో వివక్షపూరిత నిర్లక్ష్యం వహించి కాల్ మనీ దందాకు అండగా నిలిచిన రిమ్స్ సిఐ, ఎస్సైల ను సస్పెండ్ చేయాలి. రిమ్స్ సిఐ సీతారామిరెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. నకిలీ పత్రాలు సృష్టించి పిచ్చమ్మ ఇల్లు కూల్చివేతకు కారకులైన వారందరిపై క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపాలి. పేద దళిత వృద్ధురాలు భూమన పిచ్చమ్మ పై దాడిచేసి ఇంటిని జెసిబి తో కూల్చినటువంటి కాల్ మనీ అక్రమార్కులపై కేసులు నమోదు చేయాలని, అడుగడుగునా దౌర్జన్యకారులకు అండగా నిలిచి పిచ్చమ్మ కు అన్యాయం చేసిన రిమ్స్ సీఐ, ఎస్సై లను సస్పెండ్ చేయాలని, రెండు రోజుల్లో పిచ్చమ్మకు న్యాయం చేయకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో చలో మహానాడు కార్యక్రమం చేపడుతామని సిపిఐ కడప నగర కార్యదర్శి యన్ వెంకట శివ పేర్కొన్నారు. శనివారం సిపిఐ నగర కార్యాలయంలో పిచ్చమ్మ కొడుకు వెంకటసుబ్బయ్యతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ కడప నగరం,15 వ డివిజన్ పరిధిలో ఉన్న శివానందపురం లో 5 సెంట్ల స్థలంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పెరాలసిస్ పేషెంట్ కూతురుతో కలిసి జీవిస్తున్న వృద్ధురాలు పిచ్చమ్మ కు నాలుగు లక్షల అప్పు ఇచ్చి మొత్తం ఐదు సెంట్ల స్థలం ఆస్తి కాజేయడానికి కుట్రపన్ని న బాల గురవయ్య కుటుంబం మరి కొంత మందితో కలిసి గృహ విక్రయ ఫేక్ డాక్యుమెంట్ క్రియేట్ చేసి అక్రమంగా ఇంటి ,నీటి పన్నులు, కరెంటు బిల్లు లలో పేర్లు మార్చుకొని అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఈనెల 18వ తేదీన ఆదివారం మిట్ట మధ్యాహ్నం పిచ్చమ్మ పై దాడి చేసిన దుర్మార్గులు ఇంట్లో ఉన్న ఆధార్ కార్డు తో సహా అన్ని పత్రాలు, అన్ని సామాన్లు వస్తువులను ఏ. పి. 39 యు. కె. 6213 టాటా లగేజ్ ఆటోలో తరలించుకుని వెళ్లి కాజేశారన్నారు. ఇంటికి బీగం వేసి పిచ్చమ్మ ను బలవంతంగా కారులో ఎక్కించుకొని కిడ్నాప్ చేసి కడప దాటినాక చంపడానికి ప్రయత్నించి, తదనంతరం ఓబులవారిపల్లెలో వదిలి పెట్టారన్నారు. జరిగిన అన్యాయంపై 19న సోమవారం కుమారుడు తో కలిసి కడపకు వచ్చి ఎస్పి పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసి రిమ్స్ పోలీస్ స్టేషన్ కి వెళితే సీఐ సీతారామరెడ్డి, ఎస్ఐ చంద్రబోస్ లు వాళ్ల దగ్గర అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయి, మీ మీ దగ్గర ఏమైనా డాక్యుమెంట్లు ఉంటే తీసుకొని రా పో%ళి%డి.. అంటూ పండు ముసలావిడ,వారి అమాయకపు కొడుకు పట్ల వివక్షపూరితమైనటువంటి, మానవత్వం మంటగలిపే నిర్లక్ష్య పూరిత చేష్టలకు సిఐ, ఎస్ఐ లు తెగబడటం దారుణమన్నారు. పిచ్చమ్మ ఫిర్యాదు విచారణ దశలో ఉండగానే బుధవారం 21వ తేదీన ఉదయం ఎనిమిది గంటల సమయంలో పిచ్చమ్మ పై మరోసారి కాల్ మనీ దందా దారులు దాడి చేసి జెసిబి తో దాదాపు 10 లక్షలు విలువ చేసి ఇంటి బిల్డింగును నిర్ధాక్షణ్యంగా కూల్చి నేలమట్టం చేయడం అమానవీయ ఘటనన్నారు. ఆదివారం నుండి బుధవారం వరకు నాలుగు రోజులపాటు జరిగిన ఈ అమానుష ఘటనల పట్ల వృద్ధురాలు పిచ్చమ్మ మానసిక ఆవేదన వర్ణనాతీతమన్నారు. రెండు వైపులా న్యాయ విచారణ చేపట్టకుండా, ఏకపక్షంగా కేవలం అక్రమార్కులకు అండగా రిమ్స్ సిఐ,ఎస్ఐలు ఉండటం వల్లే పేద దళిత కుటుంబం కట్టుబట్టలతో నిరాశ్రయులుగా మారిందన్నారు. కాల్ మనీ దందా కాజేసిన వారి ఇంట్లో సామాన్లు, వస్తువులను ఇప్పించండి అంటే రిమ్స్ పోలీసుల స్పందన కరువైందన్నారు. కాల్ మనీ దందా.. నకిలీ పత్రాల ముఠా.. అక్రమాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో అచ్చమ్మ కుటుంబానికి జరిగిన అన్యాయం ,ఇల్లు కూల్చివేతపై బాల గురవయ్య , మరో పది మందిపై కిడ్నాప్, హత్యాయత్నం, ఫోర్జరీ, మోసం, దొంగతనం, ట్యాంపరింగ్, ఆస్తి నష్టం, సీనియర్ సిటిజన్స్ జీవించే హక్కును కాలరాయటం తదితర సంబంధిత సెక్షన్లతో కేసులు వెంటనే నమోదు చేయాలని, లగేజ్ టాటా ఆటో, కారు, జెసిబి లను సీజ్ చేసి, ఈ వాహనాల డ్రైవర్లు, యజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేసి అందరినీ జైలుకు పంపి కఠినంగా శిక్షించాలన్నారు.

# చిన్నారి అత్యాచార ఘటన బాధాకరం

### బాధ్యుడైన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాష

**సిటిజెన్ టైమ్స్ ప్రొద్దుటూరు మే 24.**



జమ్మలమడుగు నియోజకవర్గం, మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో జరిగిన నాలుగేళ్ల చిన్నారి పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎస్ ఇర్ఫాన్ భాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు ప్రొద్దుటూరు అమృత నగర్ కు చెందిన దంపతుల నాలుగేళ్ల చిన్నారితో మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలోని వివాహానికి హాజరుకాగా చిన్నారి ఆడుకునే సమయంలో కంబాలదిన్నె కు చెందిన నిందితుడు అభం శుభం తెలియని వచ్చిరాని మాటలతో చిన్నారిని తీసుకెళ్లి అత్యాచారం చూసి హత్య చేయడం జీర్ణించుకోలేని చర్య అని అన్నారు దీనిని పూర్తిగా కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందని ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన నిందితుడిని వెంటనే తగిన శిక్ష నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టాలు తెచ్చి శిక్షలు పట్టిన తరం చేయాలని ఆయన కోరారు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా మహిళలు ఒంటరిగా తిరిగి పరిస్థితి లేకపోవడం బాధాకరమన్నారు.

# ఆపరేషన్ కగార్"ను వెంటనే నిలిపివేయాలి !

## మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు చేపట్టాలి !!!.

**సిటిజెన్ టైమ్స్ వై. ఎస్. ఆర్. కడప మే 24**

కడప పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నేడు మావోయిస్టు కేంద్ర కార్యదర్శి నంబళ్ళ కేశవరావుతో సహా 27 మంది ఆదివాసీలు, మావోయిస్టులను ఎన్కౌంటర్ పేరుతో కేంద్రసాయుధ బలగాలచే హత్య చేయించారని, దీనిపై వెంటనే న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ వామపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిపారు. అమానుషమైన పద్ధతిలో "ఆపరేషన్ కగార్" ను కేంద్ర ప్రభుత్వం, రాజ్యాంగ నిబంధనలను కాలరాస్తూ, గిరిజనులన హత్యాకాండను అమలుపరుస్తోందనీ, దేశ పౌరులను, ఆదివాసీలను హత్య చేసి కార్పొరేట్ సంస్థలకు విలువైన అటవీ సంపద, ఖనిజ వనరులను ధారాదత్తం చేస్తున్నాయని వక్తలు మండిపడ్డారు. 'ఆపరేషన్ సింధూర్' ను అమెరికా జోక్యంతో నిలిపివేసి పాకిస్తాన్తో చర్చలకు పూనుకుంటున్నారు గానీ, స్వంత దేశంలో మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు చేపట్టకుండా మోదీ ద్వయం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య పేర్కొన్నారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ విధానాలతో ఆదివాసీలను తమ జీవనోపాధుల నుండి పరాయికరణ చేస్తోందన్నారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి పార్టీ విధానాలతో రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కారని, ప్రజాస్వామ్యాన్ని గొంతు నులిమేశారని చెప్పారు. వివరాల కెలితే రచయిత వరలక్ష్మి మాట్లాడుతూ మావోయిస్టులను అంతమొందించే




పేరుతో హత్యాకాండకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో ప్రజానాయకుల ప్రాణాలను హరిస్తోందని, మృతి చెందిన వారి శవాలను అగౌరవపరుస్తూ, కుటుంబ సభ్యులకు శవాలను అప్పగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఈ హత్యాకాండను ప్రజలు, మేధావులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, వెంకట్ శివ, పౌర హక్కుల సంఘం నాయకులు సి. వెంకటేశ్వర్లు, సురేష్ బాబు, రెడ్డయ్య, రవిశంకర్, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ గుర్రం గోపాల్, డాక్టర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి ,మల్లెల భాస్కర్ , జన విజ్ఞాన వేదిక నాయకులు శివరాం ,కార్మిక సంఘ నాయకులు రాము , రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు




ప్రసాద్, ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు 'సృజన' శ్రీనివాసరెడ్డి, సిఐటియు నాయకులు సుంకర రవి, కామనూరు శ్రీనివాసరెడ్డి, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు మల్లికార్జున్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ లోక్సత్తా నాయకులుకృష్ణ, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు ద్రాక్షం శ్రీనివాసులు, బీసీ సంఘం నాయకులు ఓబులేష్, మహిళా సంఘం నాయకురాలు అరుణమ్మ ,తస్లీమ్ ,లక్ష్మీదేవి, భాగ్యలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షులు వలరాజు, రాయలసీమ విద్యార్థి సంఘం నాయకురాలు హరిత, ప్రజాస్వామ్యవాది గోవిందరాజులు, బంజారా సంఘం నాయకులు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కడపలోని గెస్ట్ హౌస్‌లో మహానాడు ఏర్పాట్లపై ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం





**సిటిజెన్ టైమ్స్ వై. ఎస్. ఆర్. కడప మే 24**

రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు - కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ - కడప ఎమ్మెల్యే మాధవి పాల్గొన్నారు.సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర నేతలు : అనగాని సత్యప్రసాద్ , సంధ్యా రాణి , బీద రవిచంద్ర , బీటీ నాయుడు, నిమ్మల రామానాయుడు,, అమర్నాథ్ రెడ్డి, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారు, కోడూరు రూపానంద రెడ్డి,, బీసీ జనార్దన్, తదితరులు పాల్గొని మహానాడు విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంపై చర్చించారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరగనున్న మహానాడు సభలకు ప్రతి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఈ మహాసభను చారిత్రాత్మకంగా మార్చాలని పిలుపునిచ్చారు.

## కార్పొరేషన్, పంచాయితీ నిధులు కూడా మహానాడుకు వాడుకొంటున్నారు




**సిటిజెన్ టైమ్స్ వైయస్సార్ కడప మే 24**

కడప నగరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించిన కడప నగర మేయర్ శ్రీ కె.సురేష్ బాబు మరియు మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా.మహానాడు నిర్వహణకు కరోనా ఉందనేది టీడీపీ వారికి గుర్తులేదా..?కేసులు పెరుగుతున్నాయి...కొత్త వేరియంట్ అంటున్నారు..మరణాలు కూడా సంభవిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మహానాడును వాయిదా వేసుకోవడం మంచిదిజలేదంటే ఇక్కడే పెద్ద ఎత్తున విజృంభించే పరిస్థితి ఉందిజఅధికారులు కూడా కరోనా గైడ్ లైన్స్ కూడా ఇచ్చారుజగైడ్ లైన్స్ ప్రకారం నలుగురు వ్యక్తులు గుమికూడ కూడదని చెప్పారుజనిన్న కడపలోని ఒక కేసు నమోదు అయ్యింది...దాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారుజసూపరింటెండెంట్ కరోనా ఉందని చెప్పిన గంటలోనే కరోనా లేదని మభ్యపెట్టే చర్యలకు దిగారు. ంతలా మభ్యపెట్టాల్సిన అవసరం ఏముంది...? టిడిపి వారికి ప్రజలన్నా, వారి ప్రాణాలన్నా లెక్కలేదు. గోదావరి పుష్కరాలు, కందుకూరు మీటింగ్ వంటి వాటిలో ఎంతో మంది చనిపోయారు. బాధ్యత కలిగిన వారైతే ఈ కరోనా పరిస్థితుల్లో వాయిదా వేసుకుని ఉండే వారు. అక్కడంతా అధికారులే మొత్తం ఏర్పాట్లు చేస్తున్నారు. మహానాడు పేరు చెప్పి టెండర్ల పూర్తి కాకుండానే పనులు పూర్తయ్యాయి. కార్పొరేషన్, పంచాయతీ నిధులను కూడా మహానాడుకు వాడుకుంటున్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమం లా ఉంది తప్ప పార్టీ కార్యక్రమం కాదుజకలెక్టర్ నుంచి అందరూ అక్కడే అధికారులు పని చేస్తున్నారుజడయాస్ నుంచి గ్యాలరీలో నీళ్లు ఇచే వరకు అధికారులే ఉంటున్నారు. ఇంతలా ప్రభుత్వాన్ని వాడుకోవడం మునుపెన్నడూ చూడలేదు. ప్రజలకు చేసింది ఏమీ లేదు కానీ...తమ మహానాడుకు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ఒక్క సంక్షేమ పథకం, ఒక్క ప్రాజెక్టు రాష్ట్రానికి తీసుకురాలేదు. బనకచర్ల పేరు చెప్పి రాయలసీమ వాసులను మోసం చేయడానికి సిద్ధమయ్యారు. కేవలం మొబలైజేషన్ అడ్వాన్స్ కోసమే ఇలాంటి ప్రాజెక్టుల పేర్లు చెప్తున్నారు. మీరు ఏమి చేశారని రాయలసీమలో మీరు మహానాడు నిర్వహిస్తున్నారు...?. మద్యం, డబ్బు ఇచ్చి మహానాడుకు జనాన్ని తెచి కరోనా అంటించి పంపిస్తారు. అందుకే ఈ మహానాడు కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవాలి..ప్రజల ప్రాణాలు కాపాడండి.

## పంజాబ్ నేషనల్ బ్యాంకు ప్రారంభం

### పాల్గొన్న సింగరేణి చైర్మన్ ఎన్ బలరాం





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 24( సిటిజన్ టైమ్స్):**

కొత్తగూడెంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి మొదటి బ్రాంచ్‌ను శనివారం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ఈ బ్యాంకు ద్వారా కొత్తగూడెంలోని పలు పరిశ్రమలకు ప్రజలకు ఎన్నో రకాలుగా సేవలు అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థలోని కార్మికులకు ఒక కోటి 25 లక్షలు ప్రమాద భీమా కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కార్మికులకు ఈ బ్యాంక్ ద్వారా ఉత్తమ సేవలు అందించాలని బ్యాంకు ఉన్నతాధికారులను సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ డిప్యూటీ జీఎం, సికింద్రాబాద్ సర్కిల్ హెడ్ సుజిత్ కుమార్ ఝా, జీఎం(పర్సనల్) వెల్ఫేర్, సీఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం (సెక్యూరిటీ)లక్ష్మీనారాయణ, ఏజిఎం (పర్సనల్)రాజేంద్రప్రసాద్, డిజిఎం(పర్సనల్) ముకుంద సత్యనారాయణ, డివైపీఎం బి.సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

## ఉన్మాదులకు ఉరి శిక్షే సరైన చర్య -డి.వై.ఎఫ్.ఐ




**సిటిజెన్ టైమ్స్ వై. ఎస్. ఆర్. కడప మే 24.**

సభ్య సమాజం తలదించుకునే విధంగా కంబాలదిన్నె లో పసి కందు పై కామాంధుడి పైశాచిక చర్య ఉందని అటువంటి ఉన్మాదులకు ఉరి శిక్షే సరైన చర్య అని డి. వై. ఎఫ్. ఐ.జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ తెలిపారు.శనివారం నాడు జమ్మలమడుగు లో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరం మండలం లోని కంబాలదిన్నె లో నాలుగేళ్ల పసికందును చిదిమేసిన కమాందుడిని ఉరి తియ్యాలని అన్నారు.ఆడపిల్లలకు,పసి పిల్లలకు,మహిళలకు ఇంట్లో,బయట, గుడిలో, బడిలో ఎక్కడా రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు కాలయాపన లేకుండా తక్షణమే శిక్షలు కఠినంగా అమలుజరిగినప్పుడే ఇంకొకసారి పునరావృతం కాకుండా ఉంటాయని అన్నారు.చిన్నారి తల్లిదండ్రులు కు డి. వై. ఎఫ్. ఐ. తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు. కామాంధుడుని కఠినంగా శిక్షించాలని డి. వై. ఎఫ్. ఐ. గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు.సమావేశంలో కుమార్ బాబు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో ఇద్దరు టిడిపి నేతల దారుణ హత్య?

**మాచర్ల, సిటిజన్ టైమ్స్ మే 24**

ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లాలో శనివారం మధ్యాహ్నం ఇద్దరు టిడిపి నేతలు దారుణ హత్య కు గురయ్యారు. మాచర్ల నియోజకవర్గంలో వెల్దుర్తి మండలం గుండ్ల పాడుకు చెందిన తెలుగు దేశం వర్గీయులు దారుణ హత్యకు గురయ్యారు. బైక్‌పై వెళ్తున్న ఇద్దరిని కారు తో ప్రత్యర్థులు ఢీకొట్టారు. కిందపడిన ఇద్దరిని గొడ్డళ్లతో ప్రత్యర్థులు నరికి చంపారు. మృతులు గుండ్లపాడుకు చెందిన వెంకటేశ్వర్లు, కోటేశ్వర రావులుగా గుర్తించారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. రాజకీయ కక్షలే ఈ హత్యలకు దారితీసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత ప్రభుత్వంలో తోట చంద్రయ్యను వైసీపీ నేతలు నరికి చంపిన విషయం తెలిసిందే. తాజాగా అదే గుండ్లపాడుకు చెందిన ఇద్దరు టీడీపీ వర్గీయులు హత్యకు గురయ్యారు. ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రస్తుతం మాచర్ల నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి ఘటనలు చోటుచేసుకో కుండా ముందస్తుగా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు.



## ఎండీయూ ఆపరేటర్ల పై కక్ష సాధింపు సరికాదు

### - ఎంపీపీ బాకా ఈశ్వరి

**డుంబ్రిగుడ,(సిటిజన్ టైమ్స్) మే, 24**



ప్రతి గ్రామంలో ఇంటింటికి రేషన్ అందించే ఎండీయూ ఆపరేటర్ల పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు సరికాదని ఎంపీపీ బాక ఈశ్వరి విమర్శించారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ ప్రతి రేషన్ దారుడికి, అంగన్వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు బియ్యం తదితర నిత్యవసర సరుకులు అందజేస్తున్న ఎండీయూ ఆపరేటర్లకు కక్షపూరితంగా తొలగించడం అన్యాయమని ఆమె డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా 221 మంది జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు. ఎండీయూ వాహనాల ద్వారా ఉత్తమ సేవలు అందిస్తున్న ఆపరేటర్ల పై 20 నెలలు గడువు ఉండగానే ఈనెల 17వ తారీఖున వారిని తొల గించే జిఓ విడుదల చేయడం అన్యాయమని ఆమె తీవ్రంగా ఖండిం చారు. పేదల ఇళ్లకు నిత్యవసర సరుకులు అందించే లక్ష్యంతో వైయ స్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎం డీయూ లను నియమిస్తే ఓర్వలేని రాజకీయ కుట్ర చేస్తుందని ఆమె అన్నారు.కూటమి ప్రభుత్వం తక్షణమే ఆపరేటర్లకు విధుల్లోకి తీసుకొని కొనసాగించాలని ఆమె డిమాండ్ చేశారు.

## పొగాకు రైకులతో మంత్రి ముఖాముఖి...



**సిటిజన్ టైమ్స్ ఒంగోలు మే 24**

జొన్నతాళి నల్ల బార్లీ పొగాకు రైతులతో వ్యవసాయ శాఖ మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పొగాకు రైతులతో సమావేశం అయ్యి ముఖాముఖిగా వారి సమస్యలను తెలుసుకున్నారు. పొగాకుకు గిట్టుబాటు ధర కల్పిస్తామని రైతు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వ్యవసాయ మంత్రి రైతులకు హామీ ఇచ్చారు.

అనంతరం మార్టూరులోనే ఎం ఎల్ ఏ పి ఆగ్రో ప్రోడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ లోనే పొగాకు ప్రాసెసింగ్ నీ పరిశీలించారు. తర్వాత సురవరపల్లి రైతులతో సమావేశం అయ్యి వారి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## చెప్పులు కుట్టుకుంటే మాదిగ సోదరులపై జులం పనికిరాదు

**మైదుకూరు, సిటీజన్ టైమ్స్ మే 24:**


బద్వేల్ పట్టణంలో మైదుకూరు రోడ్డులోను సిద్ధవటం రోడ్డు లను మైదుకూరు రోడ్డులోను ఫుట్పాత్ పైన చెప్పులు కుట్టుకొని జీవించే వారిపైన పురపాలక శాఖ అధికారులు జులం చూపించి వారి వేసుకున్న బట్టలు తొలగించడం అన్యాయమని దళిత సీనియర్ నాయకులు బత్తల కూర కేశవయ్య పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపాటి పిచ్చయ్య దళిత సీనియర్ నాయకులు ఓఎస్పి ప్రసాద్ ఎమ్మార్పీఎస్ నాయకులు మెలుకు పుల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం నాడు ఫుట్పాతమైన చెప్పులు కుట్టుకునే వారి దగ్గర వాళ్లు మాట్లాడుతూ వాళ్ళ జీవన విధానంపై కమిషన్ తోను ఆర్డిఓ కొడతాను మాట్లాడితే ఒకరిపై ఒకరు చెప్పుకోవడము విడ్డూరంగా ఉందని వాళ్ళు ఏమైనా షెడ్యూల్ వేసుకొని చెప్పులు కుట్టుకోవడం లేదని ఫుట్పాత్ పైన పాత చెప్పులు కుట్టుకొని జీవించు వారిపైన ఇబ్బందిగా ఉందని వారి వేసుకున్న బట్టలు తొలగించడం దుర్మార్గమైన చర్యలు ఖండించారు ఇప్పటికైనా అధికారులు ఆర్డీవో వాళ్లకు సరైన బంకులు ఏర్పాటు చేయాలని వాళ్లకు సహాయ సహకార అందించాలని వాళ్లు డిమాండ్ చేశారు.



# కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి రాయలసీమ పట్ల

# కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలి

## విభజన హామీలను విస్మరిస్తే ఉద్యమం తప్పదు –ఉక్కు సాధన సదస్సులో ఇండియా కూటమి నేతల హెచ్చరిక









**సిటిజన్ టైమ్స్ వై. ఎస్. ఆర్. కడప మే 24.**

ఈనెల 26 నుండి 29వరకు కడపలో టిడిపి మహానాడు జరుగుతున్న నేపధ్యంలో జిల్లా ప్రజల ఆకాంక్ష కడపలో ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేసి, విభజన హామీలు అమలు చేసి, పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి కి తగినన్ని నిధులు కేటాయించి కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవాలని శనివారం స్థానిక ప్రెస్క్లబ్లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన జరిగిన ఉక్కుసాదన సధస్సులో ఇండియా కూటమి నేతలు ఎన్ తులసి రెడ్డి, జి ఈశ్వరయ్య, కత్తి నరసింహారెడ్డి, జి చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమ కేంద్ర బిందువు కడప జిల్లాలో 20వేల కోట్ల అంచనా వ్యయంతో, 10లక్షల టన్నులు సామర్థ్యంతో ప్రత్యక్షంగా 25వేలు, పరోక్షంగా 1 లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి 2007 జూన్ 10వ తేదిన జమ్మలమడుగు మండలం, వేమగుంటపల్లి, తుముగుంటపల్లి, బొమ్మేపల్లి, అంబవరం, చిటిమిటిచింతల వద్ద ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఒయంసి) అధినేత గాలి జనార్ధన్ రెడ్డి అధ్వర్యంలో బ్రహ్మణి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి శంఖుస్థాన చేశారు. ఒప్పందం ప్రకారం స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయకుండా ప్రభుత్వ నిభందనలను ఉల్లంఘించారన్న ఆరోపణలతో కేటాయింపులన్నీ రద్దు చేయబడ్డాయి. బ్రహ్మణి స్టీల్ ప్లాంట్ స్థానంలో ప్రభుత్వమే ఉక్కు ఫ్యాక్టరీ చేపట్టాలని సిపిఐ, ప్రజాసంఘాల నేతృత్వంలో ధర్నాలు, పికెటింగ్లు, నిరాహారదీక్షలు, పాదయాత్రలు, సంతకాల సేకరణ, మానవహారాలు రౌండ్ టేబుల్ సమావేశాలు దశలవారి పోరాటాలు చేపట్టి సియం నుండి పియం వరకూ కదిలించడం వల్ల 2014లో మార్చి 1న రాష్ట్ర విభజన బిల్లులో ఉక్కుఫ్యాక్టరీ చేర్చడం జరిగింది. రాష్ట్ర విభజనానంతరం 2014 మే 7న జరిగన సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు కేంద్రంలో మోడీ అధికారంలోకి రావడం జరిగింది. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచన ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేయలేదని, సీఎం రమేష్ నేతృతంలో నిరాహార దీక్షలు చేపట్టి, దీక్ష విరమణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వమే 2018 డిసెంబర్ 27న మైలవరం మండలం, కంబాల దిన్నెలో 18000 కోట్ల అంచనా వ్యయంతో 30 లక్షల టన్నుల సామర్థ్యంతో రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసి 3000 ఎకరాల భూమిని కేటాయించింది కానీ పరిశ్రమ ఏర్పాటు కాలేదన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినప్పటికీ కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై కదలిక లేదు గాని ఉక్కు కోసం దీక్ష చేసిన సీఎం రమేష్ ప్రాతినిధ్యం వహించి అనకాపల్లిలో మిట్టల్ కంపెనీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు చక చక పనులు సాగుతున్నాయన్నారు. 2019 ఏప్రిల్ 11న జరిగిన సాధారణ ఎన్నికల్లో వై.యస్. జగన్ మోహన్రెడ్డి అధికారంలోకి రావడంతో 2019 డిసెంబర్ 23న జమ్మలమడుగు మండలం, సున్నపురాళ్లపల్లె వద్ద 15000 కోట్ల అంచనా వ్యయంతో, 30 లక్షల టన్నుల సామర్థ్యంతో ఏపి ఇంటిగ్రేటెడ్ హైగ్రేడ్ స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ముచ్చటగా మూడో ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశాడు. ఫ్యాక్టరీ కోసమని మరో 3వేల ఎకరాల భూమిని, ఏపిఎంసి ద్వారా ఓబుళాపురం మైనింగ్ గనులు, గండికోటనుండి నీటిని కేటాయించి మూడు సంవత్సరాలయినా ఎలాంటి నిర్మాణానికి నోచుకోలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్.కె రామకృష్ణ నేతృత్వంలో చేపట్టిన పాదయాత్రతో రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాలమీద జె. ఎస్. డబ్లు (జిందాల్) స్టీల్ యాజమాన్యంతో ఒప్పందం చేసుకుని నాలుగోసారి శంఖుస్థాపన చేశారు కానీ నిర్మాణం చేయలేకపోయారు. పది సంవత్సరాల మోడీ పాలనలో రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాల్లో ముఖ్యమైన ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటుపై తీవ్రమైన నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్ఎఏ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నది, టిడిపి సహకారంతో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం విభజన హామీలపై చర్యలు తీసుకునేటట్లు వత్తిడి తీసుకురావాల్సిన అవసరమున్నది. అవకాశవాద రాజకీయాలతో వెనకబడిన రాయలసీమను విస్మరిస్తే వేర్పాటువాద ఉద్యమాలకు ఆజ్యం పోసినట్లే అవతుంది. గడచిన నాలుగు దశాబ్దాలుగా జిల్లాలో పట్టమని 10వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఒక్కటంటే ఒక్క ఫ్యాక్టరీ కూడా ఎర్పాటు కాలేదు. జిల్లాలో ఉన్న చెన్నూరు చెక్కర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం, నందలూరు ఆల్విన్, స్పిన్నింగ్ మిల్లులు, కెమికల్ ఫ్యాక్టరీలు, చిన్నా చితక పరిశ్రమలు మూతపడి అందులో పనిచేసేవారు వీదినపడ్డారు. ఇటీవల పాలక ప్రభుత్వాలు తీసుకు వచ్చిన సంస్కరణల నేపధ్యంలో ప్రవేటు రంగంలో ఇబ్బడిముబ్బడిగా ప్రవేటు విద్యాసంస్థలు రావడంతో ప్రతి ఏటా డిగ్రీ పట్టాలు చేతపట్టుకుని పట్టణాలకు వలసపోయి అరకొర వేతనాలతో అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఈనేపధ్యంలో తరతరాలుగా దగాపడ్డ, వెనకబడ్డ రాయలసీమలో కడప ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటు పై ఓటమి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు ఎన్ వెంకట శివ, వి వీరశేఖర్, ఎల్ నాగ సుబ్బారెడ్డి, పి సుబ్బరాయుడు, జి వలరాజు, ఎన్ విజయలక్ష్మి, జి వేణుగోపాల్, కేసీబాదుల్లా, శ్రీరాములు, గంగా సురేష్, వెంకట్రాముడు, మద్దిలేటి, మునయ్య, పడిగే వెంకటరమణ, భాగ్యలక్ష్మి, బ్రహ్మం, భాస్కర్, ఇమ్మానియేల్, షావలి, యానాదయ్య, సిపిఎం నాయకులు అన్వేష్, లోకృత కృష్ణ, ఏఐవైఎఫ్ ప్రభాకర్, నాగేంద్ర, ప్రదీప్, ఏఐఎస్ఎఫ్ అరుణ్, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా..




**సిటిజన్ టైమ్స్ ఒంగోలు మే 24**

మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. ఈ కార్యక్రమం కు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొందరికి ఇంటర్వ్యూ చేసి బాబు నియామక పత్రాలను కంపెనీ ప్రతినిధులు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు తెలియజేశారు. ఆధ్వర్యంలో జరుగుతున్న జాబ్ మేళాలో పాల్గొన్న అందరికీ ఉద్యోగాలు రాకపోయినా మరో అవకాశంలో కొంతమందికి జాబ్స్ వస్తాయని, జాబ్ సంపాదించిన వారు కష్టపడి పనిచేసి ఒక మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కలెక్టర్ కోరారు. మెప్మా వారు నిర్వహించే కార్యక్రమాలు బాగా ఆర్గనైజ్ చేస్తారని గతంలో కూడా అనేక కార్యక్రమంలో అంకితభావంతో పని చేశారని, మరికొందరికి స్వయం ఉపాధి కింద ఆటోలు టూవీలర్స్ను ఆమె పంపిణీ చేశారు. అనంతరం మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఎంతో కష్టపడి చదివి ప్రయోజకలైన అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొని జాబ్స్ పొందడం వలన ఇంట్లో కుటుంబీకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తారని కాబట్టి అందరూ జాబ్స్ సంపాదించాలని ఆమె అన్నారు. జాబ్ సంపాదించిన వారు కష్టపడి పనిచేసి ఆ ఉద్యోగానికి న్యాయం చేయాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది మరియు అధికారులు పాల్గొన్నారు.

# పట్టుబడిన నిషేదిత గంజాయి





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 24(సిటిజన్ టైమ్స్):**


వాహన తనిఖీలలో మూడు కోట్ల నలభై తొమ్మిది లక్షల రూపాయల విలువ చేసే నిషేదిత గంజాయిని శనివారం పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు టేకులపల్లి పోలీసులు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ సమీపంలో గల సులానగర్ మినిస్ట్రీ చర్చ్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో ఎస్కార్ట్ గా వస్తున్న కారు నెంబర్ హెచ్ ఆర్ ఓ 5 బికే 6032, హెచ్ ఆర్ 63 ఈ 7315 అను నంబరు గల ఐచర్ వ్యాన్ ను ఆపి తనిఖీ చేయగా 698 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. సుమారుగా రూ.3,49,00,000 రూపాయల విలువ గల ఇట్టి గంజాయిని స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఐచర్ వ్యానులో ఉన్న ముగ్గురు వ్యక్తులను కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఇట్టి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన కొనుగోలు చేసిన వ్యక్తులు రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన ఐచర్ కారును 5 మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు అటవీ ప్రాంతం నుండి హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర ప్రాంతానికి అక్రమంగా ఇట్టి గంజాయిని రవాణా చేస్తున్నట్లు విచారణలో తేలిందని పేర్కొన్నారు. పట్టుబడిన నిందితులందరూ కురుక్షేత్ర జిల్లాకు చెందిన ప్రిన్స్ కుమార్ ఆదేశాలతో పార్సిల్ సర్వీస్ మాటున ఇట్టి గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడినట్లుగా తెలిపారు. పట్టుబడిన వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగిందన్నారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న టేకులపల్లి సిఐ టి.సురేష్, ఎస్సై రాజేందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు సిబ్బందిని ఎస్పి రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# మహిళలకులైంగిక వేధింపుల నిషేధచట్టం, 2013 పై అవగాహన

## ప్రిన్సిపల్ జూ నియర్ సివిల్ జడ్జి ఓంకార్

**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మే 24**

ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు, "పని ప్రదేశంలో మహిళలకు లైంగిక వేధింపుల నిషేధ చట్టం, 2013 "గురించి గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ పరిధిలోని ప్యానల్ న్యాయవాదులకు , పారా లీగల్ వాలంటీర్లకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ ఈ చట్టం యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ ,మహిళలు పని ప్రదేశంలో లైంగిక వేధింపులకు గురైతే ధైర్యముగా సమస్యను ఎదుర్కొని తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. మహిళలకు సంబంధించిన ఉచిత టోల్ ఫ్రీ నెంబర్లను తెలియజేశారు. సమస్య నుండి పారిపోకూడదని ధైర్యంగా పరిస్థితిని ఎదుర్కోవాలని, అందుకే మహిళల రక్షణకై ఈ చట్టమును ఏర్పాటు చేశారన్నారు. కావున ప్రజలకు ఈ చట్టం గురించి అవగాహన కల్పించవలసిన



బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలోని స్త్రీలకు గౌరవమును అందించాలన్నారు. వారి పట్ల వివక్ష కూడదన్నారు .ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కె. రవి ప్రకాష్ బాబు ,చల్లగాలి. పోలయ్య, మోడీ .పిచ్చయ్య, యస్.కె. ఫాజిల్ ,ఎన్. అహల్య పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రైలు ఢీ కొనడంతో గుర్తు తెలియని మహిళ మృతి...



**డుంబ్రిగుడ,(సిటిజన్ టైమ్స్) మే 24 :**

గూడ్స్ రైలు ఢీ కొనడంతో గుర్తుతెలియని మహిళ మృతి చెందిన ఘటన డుంబ్రిగుడ మండలం కురిడి రైల్వే గేట్ సమీపంలో జరిగింది. రైల్వే పోలీసుల సమాచారం మేరకు శుక్రవారం రాత్రి కోరపూట్ నుంచి వైజాగ్ వెళ్తున్న గూడ్స్ రైలు కురిడి రైల్వే గేట్ సమీపంలో ట్రాక్ వెంబడి నడుస్తున్న గుర్తుతెలియని మహిళాను ఢీకొట్టడంతో ఆమె మృతి చెందినట్లు తెలిపారు.

# రేషన్ ఎండీయు వ్యవస్థను కొనసాగించాలి..

### ఎండీయు.. కోటిబాబు



**డుంబ్రిగుడ,(సిటిజన్ టైమ్స్) మే 24**

నిరంతరం ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్న ఎండీయు ఆపరేటర్లను తొలగింపు సరికాదని రేషన్ ఎండీయు ఆపరేటర్ కోటిబాబు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 9,260మంది ఆపరేటర్లు 9,260 మంది సహాయకులు పని చేస్తున్నారని వీల కుటుంబం అంత ఎలా బతకాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.విధుల్లో చేరిన సమయంలో 72 నెలల అగ్రిమెంట్ ఉందని,ఉంటే మరో రెండేళ్లు పాటు విధుల్లో కొనసాగించే అవకాశం ఉందని కానీ ప్రభుత్వం అనాలో చిత నిర్ణయంతో వేల కుటుంబాలను రోడ్డున పడేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎండీయు ఆపరేటర్లను యధావిధిగా కొనసాగించాలి. కోరడం జరిగింది.

# యోగా డే ని విజయవంతం చేయాలి... ప్రకాశం జిల్లా కలెక్టర్



**సిటిజన్ టైమ్స్ ఒంగోలు మే 24**

యోగాంధ్ర 20 25 మాసోత్సవాన్ని సక్సెస్ చేయాలని ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 10 లక్షల మందికి యోగాలో శిక్షణ ఇస్తున్నామని,కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. ఇందులో భాగంగా కలెక్టర్ ఎదురు యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు అధికారులు యోగా శిక్షకులు పాల్గొన్నారు.

# సబ్ జైలును తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి యస్.కె. ఇబ్రహీం



**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మే 24**

గిద్దలూరు లోని సబ్ జైల్ ను ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జి యస్.కె. ఇబ్రహీం షరీఫ్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విచారణ ఖైదీల కేసుల వివరములను అడిగి తెలుసుకున్నారు . సమాజంలో జరుగుతున్న సంఘటనల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు .ప్రతి విషయంలో తగిన జాగరూతతో మెలగాలన్నారు.ఆవేశం అనర్థాయకమన్నారు. చట్ట వ్యతిరేక పనులు చేసినప్పుడు శిక్షారువులు అవుతారన్నారు. న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచితముగా న్యాయవాదిని పొందవచ్చని తెలిపారు. అరెస్ట్, బెయిల్ గురించి అవగాహన కల్పించారు .విచారణ ఖైదీలకు అందుతున్న సదుపాయాల గురించి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న ఆహారం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ ,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర, గిద్దలూరు సబ్ జైల్ సూపరెండేంట్ యు .లింగారెడ్డి, న్యాయవాది కె.రవి ప్రకాష్ బాబు,జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవమునకు వేదిక ఏర్పాటు పై పరిశీలన



**చంద్రశేఖరపురం, సిటిజన్ టైమ్స్ మే 24**

చంద్రశేఖరపురం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ కార్యక్రమంను జూన్ 1న నిర్వహించుచున్నారు. ఈ సందర్భంగా 1980-81 నుండి 1990-91 వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మహోత్సవమునకు వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చైతన్య రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళమునకు విచ్చేస్తున్న పూర్వ విద్యార్థులకు వేదిక ఏర్పాటుతోపాటు నిర్వహించబోయే కార్యక్రమాలను చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిశెట్టి సత్యం, తోట కనకయ్య, తోట వెంకటేశ్వర్లు, తోట శ్రీను(టీచర్) తదితరులు పాల్గొన్నారు.

# పాశం వారి వివాహ వేడుకలో.. కదిరి పార్థసారథి



**చంద్రశేఖరపురం, సిటిజన్ టైమ్స్ మే 24**

చంద్రశేఖరపురం మండల పరిధిలోని శీలంవారిపల్లి గ్రామానికి చెందిన పాశం వెంకటేశ్వర్లు కుమారులు సురేష్ ,కావ్య , శ్రీనివాసులు , గురుపావని ల వివాహ వేడుక శుక్రవారం రాత్రి జరిగింది. ఈ వివాహ వేడుకలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ%ఇ% కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకా ఆదినారాయణ, ఉపసర్పంచ్ తీకెనం బాబురావు, నున్న నారాయణ, పాశం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బదలీల ఆన్లైన్ దరఖాస్తులకు యుటీఎఫ్ సహకారం

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, సిటిజన్ టైమ్స్ మే 24**

ఉపాధ్యాయుల బదిలీలకు సంభందించి ఆన్లైన్ దరఖాస్తులు యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి రమణారెడ్డి, షేక్ ఖాజా రహంతుల్ల, డి రాము, పోతులురయ్య ఆద్వర్యంలో కనిగిరి యుటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నమోదు చేస్తున్నట్లు యుటిఎఫ్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కనిగిరి, వెలిగండ్ల , హనుమంతునిపాడు, పెద చెర్లోపల్లి మండలాల అధ్యక్ష ,కార్యదర్శులు హాజరై కార్యాలయంలోని 5 కంప్యూటర్లపై నరసింహం, మల్లిఖార్జున, యేసుబాబు, రమేష్, మాల్యాద్రి, సుబ్బారెడ్డి, జిలానీ, బ్రహ్మయ్య తదితరులు నమోదు చేస్తున్నారు. స్కూల్ అసిస్టెంట్ లకు శనివారం ఆఖరి రోజు కాగా, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఈనెల 27 వరకు, ప్రధానోపాధ్యాయులు ఆప్షన్ పెట్టుకొనుటకు 28, స్కూల్ అసిస్టెంట్ లకు జూన్ 1,2 తేదీలలో, సెకండరీ గ్రేడ్ లకు 7 నుండి మన్యువల్ కౌన్సెలింగ్ ఒంగోలులో జరగనున్నట్లు తెలిపారు.





# చిన్న వెంకన్న ఆలయంలో గ్రంథాలయం పై అధికారులు కన్ను తేడాగా పడింది ?

**సిటిజన్ టైమ్స్,(ఏలూరు జిల్లా ప్రతినిధి )మే 24 :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు.భక్తులకు హిందూ సంప్రదాయ ప్రకారం సదుపాయాలు బాగా అందిస్తున్నారు.కొండపైన దేవస్థానం వారు గ్రంథాలయం ఏర్పాటు చేశారు. ఈ గ్రంథాలయానికి ఇద్దరు వ్యక్తులను డ్యూటీ వేశారు. ఎనిమిదో తారీకు నుండి లక్ష్మీ నరసమ్మ ఒక షిఫ్ట్ గుమస్తా 15 రోజులు సెలవు తీసుకున్నారు.సెలవు కోసం ఆ షిఫ్ట్ డ్యూటీ గుమస్తా ఆలయ ఆఫీస్ వారి పర్మిషన్ తీసుకొన్నారా అనేది గ్రంథాలయం విభాగం సూపర్ డెంట్ గిరిజనరాణి కి తెలియాలి . పూర్తి వివరాల్లోకెళ్తే ఈ గ్రంథాలయంలో ఒక గుమస్తా ఓ మహిళ 15 రోజుల్లో ఒక 7 రోజులు మాత్రం పక్కన డార్మెటరీ లో పనిచేసే వారికి తాళాలు అప్ప చెప్పి డ్యూటీ విధులు ముగించడం జరిగినట్టు కొన్ని ఆరోపణలు, ఈలోగా ఆమె అప్పగించిన తాళం పోయింది, స్వామి వారి గ్రంథాలయం తాళము పోయింది , దేవస్థానం అధికారులు తాళాలు ఎందుకు పోనీ అని ప్రశ్నించకుండా అధికారులు మరొక గుమస్తా విజయ కుమార్ కు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. విజయ్ కుమార్ తెలిపిన ప్రకారం గ్రంథాలయం లో ఇద్దరు పని చేస్తాము, ఎవరి తాళములు వాళ్ళ దగ్గరే ఉంటాయి అని వివరించారు, దేవస్థానం వారు పోయిన తాళాలను గురించి ఎంక్వయిరీ చేయకుండా విజయ్ కుమార్ వద్ద తన డ్యూటీ తాళాలు తీసుకుని తాత్కాలికంగా విధులు ను నుంచి నిలుపుదల చేశారు. దీనిపై ఆలయం ఈవో పూర్తి ఎంక్వయిరీ చేసి తగిన అధికారుల మీద కూడా చర్య తీసుకోవాలని తోటి ఉద్యోగస్తులుకోరుతున్నారు. అయితే ఆలయం ఈవో తప్పు చేసిన వారిపై చర్యలు లేకుండా ఇటువంటి నిర్ణయంఎలా తీసుకున్నారా, అనేది వేచి చూడాలి.అసలు గ్రంథాలయం తాళాలు పోయినప్పుడు ఆలయం అధికారికి తెలియపరచకుండా వారి మీద చర్య ఎందుకు తీసుకోలేదు అనేది సూపర్నెంట్ మీద అనుమానాలు ఆరోపణలు వస్తున్నాయి ,సంబంధించిన అధికారులు తాళాలు పోయినయి అని బయట పెట్టకుండా ఈవోకు తెలియకుండా పక్క దారి నా తలుపులుఎలా ఓపెన్ చేశారు. దీనిపై దేవస్థానం అధికారి ఈవో ఏం చర్య తీసుకుంటారో వేచి చూద్దాం. మిగతా ఎపిసోడ్ అతి త్వరలో?.

# పేదల గుండెల్లో ఉన్న పార్టీ తెలుగుదేశం...

## మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి...





**సిటిజన్ టైమ్స్ ఒంగోలు మే 24**



పేదలకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ నేలని తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు నుంచి బలహీన వర్గాలకు పదవులేటంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు ఈరోజు ఒంగోలులోని బృందావన కళ్యాణమండపం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కడపలో జరిగే మహానాడు ను సక్సెస్ చేయాలని అందరూ కలిసికట్టుగా ఆయన పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లాలో అన్ని అభివృద్ధి పనులను ఎమ్మెల్యే జనార్దన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో పూర్తి చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు జరగాలంటే తెలుగుదేశం ప్రభుత్వంలోనే సాధ్యమని ఆయన అన్నారు. మహానాడులో కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టామని రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా మద్దతు ధర కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల అన్నారు. మన ముందులో ఉన్న కార్యక్రమాల్ని కార్యకర్తలతో కలిసి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కార్యకర్తలు నాయకులు ప్రచారం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు భారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సు ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

## ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్పష్టం





**పొదిలి, సిటిజన్ టైమ్స్ మే 24**

రైతుల సంక్షేమమే రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు శనివారం నాడు ఆయన పొదిలిలోని పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించారు అలాగే అక్కడ జరుగుతున్న పొగాకు వేలం కేంద్రాన్ని ఎమ్మెల్యే నారాయణరెడ్డి పరిశీలించారు అనంతరం పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి గిరి రాజ్ కుమార్ తో పాటు వివిధ పొగాకు కంపెనీల ప్రతినిధులతో ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తాను పొగాకుబోడును సందర్శించడం జరిగిందన్నారు అలాగే పొగాకు రైతుల సాధక బాధకాలను వారితో మాట్లాడి తెలుసుకోవడం జరిగిందన్నారు అదేవిధంగా పొగాకు కంపెనీల ప్రతినిధులతో తాను ప్రత్యేకంగా మాట్లాడి, పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం ద్వారా న్యాయం చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే నారాయణరెడ్డి చెప్పారు రైతులకు ఎటువంటి కష్టం వచ్చినా తెలుగుదేశ ప్రభుత్వం వారికి అన్ని విధాల అండగా ఉంటుందని ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి వెంట స్థానిక తెలుగుదేశం నాయకులు కూడా ఉన్నారు.

# చిన్నారులను రక్షించిన వ్యక్తికి రివార్డు అందించిన డిఎస్పి



**కొమరోలు, సిటిజన్ టైమ్స్, మే 24**

ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తాటిచెర్ల మోటు వద్ద శుక్రవారం కారు, లారీ ఢీకొని ఆరుగురు మృతి చెందగా మరో ఇద్దరు చిన్నారులు గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో తాటిచెర్ల మోట గ్రామానికి చెందిన పాశం బాలవెంకటరెడ్డి కారు వెనుక భాగంలోని అద్దాన్ని పగలగొట్టి ఇద్దరు చిన్నారులను వెలికి తీసి గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు కృషి చేశాడు. ఈ విషయాన్ని గుర్తించిన కొమరోలు ఎస్ఐ నాగరాజు విషయాన్ని డిఎస్పి నాగరాజు దృష్టికి తీసుకువెళ్లారు. డీఎస్పీ నాగరాజు బాల వెంకట రెడ్డికి శనివారం నగదు రివార్డును అందిస్తూ అభినందించారు. ప్రతి ఒక్కరూ కష్టకాలంలో ఇలానే స్పందించాలని డి.ఎస్.పి నాగరాజు అన్నారు. బాల వెంకటరెడ్డి చేసిన సహాయాన్ని వెలకట్టలేనిదని కొనియాడారు.

# మహానాడుకు మైనార్టీలు అధిక సంఖ్యలో తరలి రావాలి

**జిల్లా దేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్**

**పొదిలి, సిటిజన్ టైమ్స్ మే 24**

ఈనెల 27, 28, 29వ తేదీల్లో కడపలో జరగనున్న'మహానాడు'కు మైనారిటీ వర్గాలు అధిక సంఖ్యలో తరలిరావాలని జిల్లా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ కోరారు శనివారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి తెలుగు దేశ ప్రభుత్వం గట్టి కృషి చేస్తుందన్నారు పేద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తుందని చెప్పారు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు తెలుగు యువకిశోరం నారా లోకేష్ బాబు ల సారథ్యంలో తెలుగు దేశ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తూ, అభివృద్ధి అంటే చంద్రబాబు అనే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని అన్ని వర్గాలు ఆశీర్వదించాలని రసూల్ కోరారు అలాగే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహానాడు కు అన్ని వర్గాలు తరలిరావాలని రసూల్ మహమ్మద్ పిలుపునిచ్చారు.

# మృతదేహాలు బంధువులకు అప్పగింత

**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్ మే 24**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందిన విషయం అందరికీ తెలిసిన విషయమే. మృతదేహాలను పోస్టుమార్టం కోసం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శనివారం అధికారులు పంచనామా పూర్తి చేశారు. తర్వాత వారి బంధువులకు మృతదేహాలను అప్పగించినట్లు కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు. అంత్యక్రియలు స్వగ్రామమైన బాపట్లలో పూర్తి చేస్తామని మృతుల బంధువులు తెలిపారు.

# మినిమం 500 కోట్ల క్లబ్ ఛాన్సుందా?



యాషిక ఆనంద్ అద్భుతమైన ఎరుపు రంగు దుస్తులలో మెస్మరైజ్ చేసింది!





2025 ప్రథమార్థం నెలరోజుల్లో ముగుస్తుంది. జూలై నుంచి ద్వితీయార్థం ప్రారంభం సినీపరిశ్రమకు ఎలా ఉండబోతోంది? అంటే భారతీయ సినీపరిశ్రమలో పలు క్రేజీ చిత్రాలు విడుదలకు రానున్నాయి. వీటిలో హృతిక్-తారక్ నటించిన వార్ 2 ఆగస్టులో విడుదల కానుండగా, అదే సీజన్ లో సూపర్ స్టార్ రజనీకాంత్ - లోకేష్ కనగరాజ్ ల డెడ్లీ కాంబినేషన్ కూలీతో బరిలో దిగుతోంది. ఇది బాషా రేంజులో మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ అని చెబుతున్నారు. ఇందులో కూలీగా నటిస్తున్న రజనీ నేపథ్యం ఉత్కంఠ పెంచుతుందని కూడా గుసగుస వినిపిస్తోంది. వార్ 2- ఆగస్టులో వస్తుండగా, ఈ చిత్రానికి పోటీగా %-%కూలీ%-% రావడం బాక్సాఫీస్ వద్ద సంఖ్యలను తగ్గిస్తుంది. ఈ రెండు భారీ సినిమాల నడుమ క్లాష్ ఏర్పడుతుందని అంచనా. అయితే ఈ రెండు సినిమాలు స్టార్ పవర్ దృష్ట్యా దర్శకుడు, బ్యానర్ దృష్ట్యా 500 కోట్ల క్లబ్ లో మినిమం అడుగుపెడతాయని అంచనా వేస్తున్నారు. బ్లాక్ బస్టర్ టాక్ వినిపిస్తే 500-1000 కోట్ల మధ్య వసూళ్లు దక్కే వీలుంటుందని భావిస్తున్నారు. అయితే ప్రజలకు థియేటర్లకు రావడానికి అవసరమైన అన్ని పరిస్థితులు అనుకూలిస్తేనే ఇది పాజిబుల్.తదుపరి ప్రభాస్ - ది రాజా సాబ్- విడుదలకు వస్తుంది. మారుతి ఈ సినిమాని పూర్తి చేసేందుకు చాలా ఎక్కువ సమయం తీసుకున్నాడు. దానికి తగ్గట్టే విజువల్స్ పరంగా స్టన్ చేస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే కన్నడ నటుడు రిషబ్ శెట్టి %-%కాంతార ప్రీక్వెల్%-%ని అక్టబర్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. బాలయ్య బాబు అఖండ 2 కూడా సూపర్ ఫోర్స్ తో దూసుకొస్తోంది. బాలయ్య బాబు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో వేచి చూడాలి.



గలాజలా ఈవెంట్ కోసం మాళ్వీ మల్హోత్రా సొగసైన క్రీమ్ డ్రెస్‌లో మెరిసింది





# పంజాబ్‌కు షాక్.. ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయం

ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్ బెర్తులు దక్కించుకున్న జట్లకు వరుస షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కు సన్‌రైజర్స్ హైదరాబాద్ షాక్ ఇవ్వగా, తాజాగా పంజాబ్ కింగ్స్ టాప్ ప్లేస్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ నీళ్లు గుమ్మరించింది. ఢిల్లీపై గెలిచి అగ్రస్థానంలోకి దూసుకెళుదామనుకున్న పంజాబ్‌కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో పంజాబ్‌పై అద్భుత విజయం సాధించింది. పంజాబ్ నిర్దేశించిన 207 పరుగుల లక్ష్యఛేదనలో ఢిల్లీ 19.3 ఓవర్లలో 208/4 స్కోరు చేసింది. సమీర్ రిజ్వి(25 బంతుల్లో 58 నాటౌట్, 3ఫోర్లు, 5సిక్స్‌లు), కరణ్‌నాయర్(44), కేఎల్ రాహుల్(35) రాణించారు. బ్రార్(2/41)కు రెండు వికెట్లు దక్కాయి. తొలుత కెప్టెన్ శ్రేయాస్ అయ్య ర్(34 బంతుల్లో 53, 3ఫోర్లు, 2సిక్స్‌లు), స్టొయినిస్(16 బంతుల్లో 44 నాటౌట్, 3ఫో ర్లు, 4సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 206/8 స్కోరు చేసింది. రెహమన్(3/33) మూడు వికెట్లతో రాణించాడు. రిజ్వికి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**అయ్యర్, స్టొయినిస్ అదుర్స్:** లీగ్‌లో మంచి ఫామ్‌మీదున్న ప్రియాంశ్ ఆర్య(6) స్వల్ప స్కోరుకే వెనుదిరుగడంతో పంజాబ్‌కు సరైన శుభారంభం దక్కలేదు. ఫస్ట్‌డౌన్‌లో వచ్చిన ఇంగ్లిస్(32), ప్రభ్‌సిమ్రన్‌సింగ్(28) పంజాబ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వచ్చి రావడంతోనే ఇంగ్లిస్..ఢిల్లీ బౌలర్లను లక్ష్యంగా చేసుకుంటూ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. అయితే బౌలింగ్ మార్పుగా వచ్చిన విప్రాజ్ నిగమ్ స్పిన్ తంత్రంలో ఇంగ్లిస్ ఇరుక్కుపోయాడు. తొలి రెండు బంతులను బౌండరీలుగా మలిచిన ఇంగ్లిస్..నిగమ్ వేసిన గూగ్లీని సరిగ్గా అర్థం చేసుకోకుండా ముందుకు ఆడే ప్రయత్నంలో స్టంపౌట్ అయ్యాడు. ఆ తర్వాత 20 పరుగుల తేడాతో ప్రభ్‌సిమ్రన్ కూడా నిగమ్‌కు వికెట్ సమర్పించుకున్నాడు. ఈ దశలో అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. మధ్యలో రెహమన్ ధాటికి శశాంక్(11), వదేరా(16) ఇలావచ్చి అలా వెళ్లారు. ఆఖర్లో స్టోయినిస్ మెరుపులతో అదరగొట్టాడు. మోహిత్‌శర్మను లక్ష్యంగా చేసుకుంటూ ఒకే ఓవర్లో 22 పరుగులు కొల్లగొట్టాడు. ఈ క్రమంలో 16 బంతుల్లోనే 3ఫోర్లు, 4 భారీ సిక్స్‌లతో 44 పరుగులు ఖాతాలో వేసుకున్నాడు.

**రిజ్వి ధనాధన్:** ఓపెనర్లు రాహుల్(35), కెప్టెన్ డుప్లెసిస్(23) తొలి వికెట్‌కు 55 పరుగులు జతచేశారు. వీరిద్దరు పంజాబ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ ఇన్నింగ్స్‌ను నిర్మించారు. అయితేయాన్సెన్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయిన రాహుల్..శశాంక్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత 10 పరుగుల తేడాతో డుప్లెసిస్‌ను బ్రార్ రెండో వికెట్‌గా పెవిలియన్ పంపాడు. కరణ్‌నాయర్, అటల్(22) ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశారు. వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదుతూ సింగిల్స్‌తో స్ట్రైక్ రొటేట్ చేశారు. బ్రార్ బౌలింగ్‌లో నాయర్ క్లీన్‌బౌల్డ్ కాగా, దూబే బౌలింగ్‌లో అటల్ వెనుదిరిగాడు. గెలుపుపై ఆశలు సన్నగిల్లుతున్న వేళ సమీర్ రిజ్వి, స్టబ్స్ సమీకరణాలను మార్చేశారు. స్టబ్స్ సహకారంతో రెచ్చిపోయిన రిజ్వి అజేయ అర్ధసెంచరీతో ఢిల్లీకి అద్భుత విజయాన్ని కట్టబెట్టాడు. పంజాబ్‌కు షాక్ ఇచ్చిన ఢిల్లీ ఈ సీజన్‌ను కిక్కించే గెలుపుతో ముగించింది.

# టీమ్ఇండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్





భారత టెస్టు క్రికెట్‌లో కొత్త శకం ప్రారంభమైంది. సుదీర్ఘ ఫార్మాట్‌లో రోహిత్ శర్మ వారసుడిగా యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌ను బీసీసీఐ ఎంపిక చేసింది.అందరూ భావించినట్లుగానే టెస్టు జట్టు కెప్టెన్సీ పగ్గాలను గిల్‌కు అప్పగించింది. ఈ మేరకు వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు టీమ్ఇండియా జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సారథిగా శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్‌ను తీసుకుంది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ జరగనుంది.

టీమ్ ఇండియా జట్టు ఇదే..

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్). రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్.

కోహ్లీ స్థానంలో ఆ ఇద్దరిలో ఒకరు.. సాయి సుదర్శన్, అర్ష్‌దీప్ సింగ్ ఈ సిరీస్‌తోనే టెస్టుల్లో ఎంట్రీ ఇవ్వనున్నారు. ఇక, కరుణ్ నాయర్ 8 ఏళ్ల తర్వాత సుదీర్ఘ ఫార్మాట్‌లో అడుగుపెడుతున్నాడు. చివరిసారిగా అతడు 2017 మార్చిలో టెస్టు మ్యాచ్ ఆడాడు. టెస్టు ఫార్మాట్‌కు కోహ్లీ రిటైర్మెంట్ ఇవ్వడంతో నంబరు 3లో ఎవరు వస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఆ స్థానంలో సాయి సుదర్శన్ లేదా కరుణ్ నాయర్‌ను తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. గాయంతో బాధపడుతున్న షమీతో పాటు శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్‌కు జట్టులో చోటు దక్కలేదు.

# టెస్టులకు మాథ్యూస్ వీడ్కోలు

శ్రీలంక వెటరన్ ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ టెస్టులకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. వచ్చే నెల సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో జరిగే తొలి టెస్టే తన కెరీర్‌లో ఆఖరిదని వెల్లడించాడు.జూన్ 17న గాలెలో ఈ టెస్టు ఆరంభం కానుంది. 37 ఏళ్ల మాథ్యూస్.. పరిమిత ఓవర్ల క్రికెట్లో కొనసాగనున్నాడు. "టెస్టు కెరీర్‌లో ఎన్నో మరిచిపోలేని జ్ఞాపకాలు ఉన్నాయి. ఎంతో ఇష్టపడిన ఫార్మాట్‌కు వీడ్కోలు చెప్పే సమయం వచ్చింది. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడానికే వైదొలుగుతున్నా. బంగ్లాదేశ్‌తో జూన్‌లో జరిగే తొలి టెస్టే నా కెరీర్‌లో చివరిది. పరిమిత ఓవర్ల క్రికెట్లో కొనసాగుతా" అని మాథ్యూస్ తెలిపాడు. "శ్రీలంక క్రికెట్‌కు మాథ్యూస్ విలువైన సేవలు అందించాడు. ఆట పట్ల అతడి అంకితభావం మరువలేనిది. సారథిగానూ తన ముద్ర వేశాడు. మాథ్యూస్‌కు కృతజ్ఞతలు" అని శ్రీలంక క్రికెట్ బోర్డు తెలిపింది. 2009లో పాకిస్థాన్‌పై టెస్టు అరంగేట్రం చేసిన మాథ్యూస్.. 118 టెస్టుల్లో 8167 పరుగులు చేశాడు. ఇందులో 16 సెంచరీలు, 45 అర్ధసెంచరీలు ఉన్నాయి. 33 వికెట్లు కూడా పడగొట్టాడు.



CITIZENS TIMES TELUGU DAILY Printed, Published and Owned by M.S.R.PATNAIK, D.NO.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, isakhapatnam-530016, Printing at Padmaja Printing Press, D.No.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, Visakhapatnam-530016, Andhra Published D.No.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, Visakhapatnam-530016, Chief Editor SANDEEP KUMAR, Cell No: 99664 47776 RNI No: APTEL 28868/2009